


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 26 జూన్ 2025 16 పేజీలు


## ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి, చీకటి అధ్యాయానికి తెరలేపిన రోజు 1975 జూన్ 25

- అధికారం నిలుపుకునేందుకు దేశంలో ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీ
- చీకటి నిర్ణయం 21 నెలల పాటు దేశ ప్రజల పాలిట శాపమైంది
- మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు

సూర్య కరీంనగర్

2లో




## రోడ్లను దున్నేస్తున్నారు

- కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్లను నలిపేస్తున్న కేజ్ వీల్స్
- ఫుల్ కేజ్ వీల్స్‌తో ఛిద్రం అవుతున్న రహదారులు
- ప్రతి చోటా ఇదే పరిస్థితి... గ్రామీణ ప్రాంతాల్లో మరీ దారుణం...



సూర్య జగిత్యాల

2లో



కరీంనగర్‌లో సిసిటివి కెమెరాల ద్వారా

## ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ

- నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి బుధవారం కరీంనగర్ మున్సిపల్ కార్యాలయం లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో వాటి కనెక్టివిటీ, వాటి పనితీరును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ (మిగతా 2లో)





## డ్రగ్స్ వాడకం యువత వ్యతిరేకించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

డ్రగ్స్ మత్తు పదార్థాల వాడకాన్ని యువత తీవ్రస్థాయిలో వ్యతిరేకించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఏర్పాటు క్యాంపెయిన్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఐ యామ్ ఆంటి డ్రగ్ సోల్డియర్ ( I am Anti Drug Soldier) ఫోటో పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. సరదా కోసం (మిగతా 2లో)




## రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ఠ చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- ఎరువుల సరఫరాపై కంపెనీ డీలర్లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల.

రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎరువుల సరఫరా పై కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర స్టోరేజి అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన (మిగతా 2లో)



### ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి, చీకటి అధ్యాయానికి

# తెరలేపిన రోజు 1975 జూన్ 25

**సూర్య, కరీంనగర్**

స్వతంత్ర భారతదేశ చరిత్రలో దేశం ఎప్పుడు మరిచిపోలేని రోజు, ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి చీకటి అధ్యాయానికి తెరలేపిన రోజు 1975 జూన్ 25 అని, అధికారాన్ని కాపాడుకునేందుకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ జూన్ 25 న ఎమర్జెన్సీ విధించిందని , ఆమె తీసుకున్న చీకటి నిర్ణయం ఏకంగా 21 నెలలపాటు దేశ ప్రజలకు శాపమైందని మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున కరీంనగర్లోని స్థానిక ఈ ఎన్ గార్డెన్స్ లో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సు జరిగింది. ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ అంటే ఇరవై ఒక్క నెలల నిర్బంధం మాత్రమే కాదు, నిర్బంధపు పిడికిలిలో కొన్ని తరాలవరకూ వినిపించే మనోరోదన ఉందని తెలిపారు..ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ చేదు జ్ఞాపకాలు, వెంటాడే పీడ కలలను గుర్తు చేసుకోవాల్సిన సమయమి దన్నారు. ఇందిరా గాంధీకి పోటీగా నిలబడి ఓడిపోయిన ప్రతిపక్ష అభ్యర్థి రాజ్ నారాయణ్ 1975 లో అలహాబాద్ కోర్టులో కేసు దాఖలు చేశారని తెలిపారు. ఈ కేసు విషయంలో భారత ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జగన్మోహన్ లాల్ సిన్హా ఆమెను పదవి నుంచి దిగిపోవాలని ఆదేశించి,



ఎన్నికల్లో పాల్గొనకుండా ఆరేళ్లపాటు నిషేధం విధించారని , ఆ తీర్పును జీర్ణించుకోలేకనే ఇందిరాగాంధీ దేశంలో అత్యవసర పరిస్థితి , ఎమర్జెన్సీ విధించిందని తెలిపారు.

**-50 ఏళ్ల కిందట దేశంలో రాజ్యాంగ** హత్య జరిగిందని , ఎమర్జెన్సీ కాలం నాటి అరాచకాలు జాబితా చిన్నదేమీ కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రాజ్యాంగాన్ని ఇందిరా కాంగ్రెస్ స్వార్థం కోసం వాడుకుందని , రాజ్యాంగంలో సవరణలు తీసుకువచ్చారని , లేని సెక్యులరిజాన్ని రాజ్యాంగంలో కి చొప్పించారన్నారు. రాజ్యాంగాన్ని సదుద్దేశంతో వినియోగించినప్పుడే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. దేశంలో 370 ఆర్టికల్ రద్దవుతుందని ఎవరు కూడా కలలో కూడా ఊహించలేదని తెలిపారు. అలాంటిది మోడీ ప్రభుత్వం చేసిందని , ఇది గొప్ప విషయం అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, దేశానికి అవసరమైన ఎన్నో ముఖ్యమైన అంశాలు కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం అధికారికంగా జరగాలన్నారు. నేటి కరీంనగర్ జిల్లా ఒకప్పటి ఎలగందుల జిల్లా పేరుపై ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకపై ఏ ఉద్యమాన్ని చేపట్టిన తనకు బాధ్యతనిస్తే ముందుండి నడిపిస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షుడు భాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం గురించి ఈ సందర్భంగా మాట్లాడారు. సదస్సు అనంతరం ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలు లో గడిపిన కరీంనగర్ ప్రముఖులను సన్మానించారు.

### జూన్ 27 నుండి కరీంనగర్లో సిసిటివి కెమెరాల ద్వారా

# ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ

*(మొదటి పేజీ తరువాయి)*

కరీంనగర్ పట్టణ ప్రజలకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్లో భాగంగా కరీంనగర్లో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలు జూన్ 27, 2025 నుండి పూర్తిగా అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షిస్తామని, తదనుగుణంగా చలాన్లు జారీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ చర్యల యొక్క ప్రధాన లక్ష్యం పౌరుల భద్రతను పెంచడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, నగరంలో ట్రాఫిక్ను నియంత్రించడం అని కమిషనర్ పేర్కొన్నారు.

**సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో గుర్తించబడిన ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు:**

- ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్: ట్రాఫిక్ సిగ్నల్ దాటి ముందుకు వెళ్లడం.
- హెల్మెట్ లేకుండా డ్రైవింగ్: ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం.
- కారు నడుపుతున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోవడం.
- రాంగ్-సైడ్ డ్రైవింగ్: వ్యతిరేక దిశలో డ్రైవింగ్.
- డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం: వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం.
- ట్రిపుల్ రైడింగ్: ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం.
- అతివేగం / ర్యాష్ డ్రైవింగ్: చాలా వేగంగా లేదా ప్రమాదకరమైన వేగంతో వాహనాన్ని నడపడం.

పైన పేర్కొన్న ట్రాఫిక్ నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించినందుకు వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయబడతాయని కమిషనర్ హెచ్చరించారు.అందువల్ల, కరీంనగర్ నగర పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మరియు పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, ఖరీముల్లా ఖాన్, రమేష్, వెంకటేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడకం యువత వ్యతిరేకించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రారంభమయ్యే డ్రగ్స్ లాంటి అలవాట్లు మన జీవితాలను నాశనం చేస్తాయని అన్నారు.డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. డ్రగ్స్ కు బానిసైన వారి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. డ్రగ్స్ కు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు వెంటనే అందించాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులు సరైన మార్గంలో నడిచేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. పిల్లలు చెడు అలవాట్లు చేసుకోకుండా చూడాలని, ఎప్పుడైనా విచిత్రంగా ప్రవర్తిస్తే వెంటనే దానికి గల కారణాలు తెలుసుకోవాలని, ఏదైనా అలవాట్లు ఉంటే మాన్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, వైద్యశాఖలో ఉన్న నిపుణుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాలరావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

మేర ఎరువులను స్టోర్ చేయాలని అన్నారు. ప్రైవేట్ డీలర్లకు ఖరీఫ్ సీజన్లో ఎంత ఎరువుల అలాట్మెంట్ ఉంది, రైతులకు ఏ మేర విక్రయం చేశారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉంది వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి డీలర్ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ స్టాక్ పెట్టుకొని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల షాపులకు ఎంత స్టాక్ ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు, ప్రతి షాప్ వద్ద ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది వివరాలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, వివిధ ఎరువుల కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బేతిగల్లో దొంగతనం

### - బంగారం, వెండి చోరీ

**సూర్య, వీణవంక**

బంగారం, వెండి దొంగతనం జరిగిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో మాసాడి చోక్కారావు తండ్రి రాజేశ్వర రావు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు 7 గ్రాముల బంగారం, 20 తులాల వెండి దొంగతనం చేశారు. కాగా ఇంట్లో వారు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



# రోడ్లను దున్నేస్తున్నారు

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాల నుండి మొదలుకొని మండల కేంద్రాల వరకు గల దాదాపు అన్ని రకాల రోడ్లు కేజ్ వీల్స్ ట్రాక్టర్ల వినియోగంతో ధ్వంసం అవుతున్నాయి. జిల్లాలో అత్యధికంగా వరి ధాన్యం పంట సాగుచేస్తుండడంతో వరి సాగుకు ముందు పంట పొలాన్ని సిద్ధం చేసేందుకు రైతులు వినియోగించే కేజ్ వీల్స్ అటు పొలాలను వరి నాట్లకు సిద్ధం చేసి అదే కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్డు ఎక్కి ఇతర ప్రదేశాలకు వెళుతున్నాయి. కేజీ వీల్స్ లలో మార్కెట్లో రెండు రకాలు అందుబాటులో ఉండగా ఎక్కువమంది మంది ట్రాక్టర్ల యజమానులు ఫుల్ కేజ్ వీల్స్ ని వినియోగిస్తూ రోడ్లను ఛిద్రం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మాత్రం హాఫ్ కేజ్ వీల్స్ ని వినియోగిస్తుండగా ఎక్కువ భాగం ఫుల్ వీల్స్ వినియోగించి పంట పొలాలను సాగుకు సిద్ధం చేస్తున్నారు. రోడ్లు నాశనం అవుతాయని తెలిసిన కొద్దిమంది ప్రజా ప్రతినిధులు సైతం కేజీ వీల్స్ యంత్రాలను నిర్వహిస్తూ వ్యవసాయ పనులకు ఉపయోగిస్తున్నారు. కళ్ళముందే రోడ్లన్నీ దున్నేస్తున్న కేజీ వీల్స్ ను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ,ప్రజాప్రతినిధులు ,బాధ్యులు తమకు ఎందుకులే అన్నట్టుగా వ్యవహరిస్తూ తమ దారిన తాము పోతున్నారు.ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రహదారులు ఈ వీల్స్ యంత్రాల బారినపడి నలిగిపోతున్నాయి. వ్యవసాయ పనులలో ముఖ్యమైన కేజ్ వీల్స్ ట్రాక్టర్ల యజమానులు తమను అడిగే వారు లేరని ఇష్టా రాజ్యంతో వ్యవహరిస్తూ కేజీ వీల్స్ ట్రాక్టర్లను బీటీ రోడ్ల పైన విచ్చలవిడిగా నడుపుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లను ధ్వంసం చేస్తున్నారు. గ్రామీణ స్థాయిలో నేడు ప్రతి ప్రాంతంలో బీటీ రోడ్ల నిర్మాణం ఒక వైపు జరుగుతుండగా మరోవైపు కేజీ వీల్స్ ట్రాక్టర్ల తాకిడితో ఆ రోడ్లు కొద్ది రోజుల్లోనే పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు వెయ్యి కిలోమీటర్ల బి టి, సి సి, ఇతర రోడ్ల నిర్మాణం జరిగి ఉండగా దాదాపు 50% వరకు రోడ్లు కేజ్ వీల్స్ తాకిడికి గురై ధ్వంసం అయిన ఆనవాళ్లు పరిస్థితులు మన కంటికి కనిపిస్తున్నాయి. జిల్లాలోని ఏ మారుమూల గ్రామం నుంచి మండల కేంద్రం వరకైనా సరే ప్రతి చోట నిర్మించిన ఈ రోడ్లు గుంతలు పడి చీలికలు ఏర్పడి ప్రయాణానికి ప్రమాదకరంగా మారాయి. ఈ వర్షాకాలంలో ఇటువంటి రోడ్లతో మరింత ప్రమాదకరంగా మారిన ప్రయాణాల్లో ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి న పరిస్థితిలో ఏర్పడ్డాయి. అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్థాయి అధికారులు ఎవరైనా సరే వీటిపైన చర్యలు తీసుకునే అవకాశం ఉండగా వారు మాత్రం తమకేమీ పట్టనట్లు తమ దారిలో తాము వెళ్ళిపోతున్నారు. ఎవరైనా ఒక కేజీ వీల్స్ ట్రాక్టర్ ని పట్టుకుంటే దానికి చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి ప్రజా ప్రతినిధి వరకు పైరవీలు చేయడంతో ఈ వాహనాలపై చర్యలు తీసుకున్న ఆనవాళ్ళు ఇప్పటివరకు లేవు. దీనివల్లే ఇటువంటి దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ పనులు చేయాలంటే ఇలా రోడ్లను ధ్వంసం చేసి చేయడం సబబు కాదని ఈ విధమైన చర్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ మూకుమ్మడిగా కలిసికట్టుగా అరికట్టాలని, జిల్లా అధికారులు ఎన్నో సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రజల ప్రాణాల పై ప్రభావం చూపిస్తున్న, ప్రజాధనాన్ని నష్టం చేస్తున్న ఇంతటి సమస్యపై అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల



# మాదకద్రవ్యాల మత్తులో యువకుల జీవితాలు

**- అప్పులు చేసి జల్సాలకు అలవాటు పడుతున్న యువకులు - బాధ్యతలు మరిచి వ్యసనాలకు గురవుతున్న వైనం**
**- మండలంలో పెరిగిపోతున్న మత్తురాయిల్లు - మత్తు వదిలితేనే భవిష్యత్తు**

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ పట్టణంలో కొంతమంది యువకులు పెడుదోవ పడుతున్నారు. మద్యం, సిగరెట్లు, గంజాయి వంటి చెడు అలవాట్లకు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పెద్ద,చిన్న,ముసలి అనే తేడా లేకుండా వారి ముందే సిగరెట్లు కాల్చుతూ గుట్కాలు నమ్ముతున్నారు. ఉదయం,రాత్రి,సాయంత్రం ఆనే తేడా లేకుండా మద్యం షాపుల ఎదురుగా క్యూ కడ్తున్నారు. ఈ వ్యసనాల వల్ల ఆరోగ్య పరమైన సమస్యలు వస్తాయని తెలిసినా అంతా మా ఇష్టం అంటూ పెద్దవారిని కూడా లెక్కచేయడం లేదు. మండల పరిధిలో మత్తుకు బానిసైన యువత వేల సంఖ్యలో ఉన్నట్టు అధికారుల లెక్కలు వెల్లడిస్తున్నాయి.

**- జెల్సాలకు ఖర్చులు ఎంతంటే..?**




ఒక్క సిగరెట్ ఒక్క సిగరెట్ తాగితే 10 నుంచు 20 రూ.ఎం ఒక్క గుట్కా నమిలితే 5 నుంచి 15 రూ.ఎం మద్యం కోసం 400 రూ.ఎం వరకు ఖర్చు చేస్తున్నారు. ఒక వ్యక్తి ఒక్కరోజుకు కనీసం నాలుగు సిగరెట్లు, రెండు గుట్కాలు, మద్యం కోసం అయ్యే ఖర్చు లెక్కపెడితే దాదాపుగా 400 నుంచి 500 రూ.ఎం పైగా ఖర్చవుతుంది. ఇలా వారి స్థాయిని బట్టి ఖర్చు చేసే వారిలెక్కలు ఏడాదికి లక్షలలో ఉంటుంది. జల్సాల కోసం వినియోగించే ధనాన్ని తగ్గించుకుంటే వారి యొక్క కుటుంబం ఏ స్థాయిలో మెరుగ్గా ఉంటుందో యువకులు ఆలోచించాలి.

**- లోన్ యాప్‌లతో అప్పుల పాలు..**

ప్రస్తుత కాలంలో యువకులు సిగరెట్, మద్యం, గుట్కా ఇలా చెడు వ్యసనాలకు అలవాటు పడి ఇళ్లల్లో డబ్బులు అడగలేక తమ చేతిలో ఉండే మొబైల్ లలో లోన్ యాప్ల డౌన్లోడ్ చేసుకొని, యాప్‌ల ద్వారా అప్పులు పొంది విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. కొంత మంది యువకులు తమ తల్లిదండ్రులకు తాము మొబైల్ ఫోన్ లలో చేసిన అప్పుల గురించి చెప్పి అప్పులు కట్టిస్తున్నారు. లోన్ యాప్ లలో అప్పులు తిరిగి కట్టలేని కొంతమంది యువకులు మొబైల్ యాప్ లలో ఇచ్చిన వ్యక్తులు చేసే వొత్తిడ్లను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉంది.

**- యువత పెడదారి పడుతోంది..**
**డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు**



పట్టణంలో ఎక్కువగా యువతే పెడతారి పడుతుంది. చాలా మంది యువత అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చాలామంది యువకులు సిగరెట్లు,గుట్కా మద్యం లాంటి చెడు వ్యసనాలకు బానిసలు అవ్వడంతో వారికి నోటి క్యాన్సర్లు,ఊపిరితిత్తులు పాడవడం ఇలా తదితర రోగాల బారిన పడి చిన్న వయసులోనే మృత్యువాతకు దగ్గరవుతున్నారు.

**- వ్యసనాలతో జీవితం అంధకారమే..**
**ముస్తాబాద్ మండల ఎస్సై చిందం గణేష్**



నీతో నడిచే స్నేహితుడు ఎలాంటి వాడో తెలిస్తే నువ్వు ఎలాంటి వాడివో అర్థం చేసుకోవచ్చు. మంచి వారితో స్నేహం చేస్తే వారి జీవితం బాగుం టుంది. ఈ మధ్యకాలంలో చెడు స్నేహమే పక్కదారి పట్టిస్తుంది. యువకులు చెడు వ్యసనాల అలవాటు పడి నేరాలు,దొంగతనాలకు పాల్పడుతున్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడ్డ అనేకమంది కుటుంబాల పరిస్థితి దారుణంగా ఉంటుంది. సంపాదన లేకున్నా అంతంతమాత్రంగా ఉన్న యువకులు మత్తుకు రోజుకు వందల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. చెడు వ్యసనాలకు దూరమైతే ఆ కుటుంబం ఆర్థికంగా నిలబడుతుంది. చెడు వ్యసనాలకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకోవద్దు.

**- చెడు వ్యసనాలపై అవగాహన కల్పించాలి..**
**మండల ఏబివిపి కన్వీనర్ రాజేష్**



పాఠశాలలో, కళాశాలలో చదివేటప్పుడు విద్యార్థు లకు చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్దానాలపై అవగాహన కల్పించాలి. నేడు సెల్ ఫోన్లతో యువత చెడిపోతుంది. ముఖ్యం గా మొబైల్లో లోన్ యాప్ల ద్వారా అప్పు చేసి మరి చెడు వ్యసనానకు బానిసలు అవుతున్నారు. యువతలో మార్పు తీసుకువచ్చేందుకు పాఠశా లల్లో,కళాశాలల్లో ప్రత్యేక తరగతులు, అవగాహన సదస్సులు నిర్వహించాలి.

## ఖాతాదారుల డబ్బు దుర్వినియోగానికి పాల్పడిన పోస్టు మాస్టర్ అరెస్ట్

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లోని అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎండి షరీఫ్ పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలోని 50,600 (యాభై వేల ఆరువందల) రూపాయల మొత్తాన్ని తన స్వంతానికి దుర్వినియోగం చేయడంపై,ఎండి సఫియుద్దీన్, జగిత్యాల వెస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేయుచున్న అధికారి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం, విచారణ జరిపేందుకు సబ్ డివిషన్లోని ఇన్స్పెక్టర్ పోస్ట్ ఆఫిస్‌లో జరిగిన దుర్వినియోగంపై విచారణ జరిపగా ఖాతాలోని మొత్తాన్ని దుర్వినియోగం చేసినట్లు తేలింది. ఖాతా నెంబర్ వారిగా మోసం చేయబడిన మొత్తం వివరాలు కొండూరి గ్రీష్మ, కొండూరు మల్లేశం,లత అనుశ్రీ,స్వప్న,శైలజ,శ్రావ్య, అద్రిక్క,అను వారి ఖాతా నుండి డబ్బు పోయినట్లు వెల్లడైంది. కేసు దర్యాప్తు అనంతరం బాధితుల స్టేట్మెంట్స్ రికార్డు తరువాత నేరం రుజువు కావడంతో నిందితుడుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ వెంకటేశ్వర్లు మీడియా సమావేశంలో తెలిపారు, ఎస్సై జిల్లెల్ల రమేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు స్టడీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

**- డిబిసిడిఓ రాజ మనోహర్రావు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



నాటి పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని ప్రభుత్వాలు మారినాకొద్దీ విద్యార్థుల అవసరాల రీత్యా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా కృషి చేస్తున్నారని డిబిసిడిఓ రాజ మనోహర్రావు తెలిపారు. సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్లో ఆర్ఆర్బి,బ్యాంకింగ్,ఎస్ఎస్ సి ఫౌండేషన్ కోర్స్ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీబీసీడీసీ రాజ మనోహర్రావు,జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాఘవేందర్,డిపిఆర్ఓ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజుల కోర్స్ ముగించుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించాలని కోరారు. ఒకప్పుడు పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని చివరికి స్టడీ మెటీరియల్స్ లేని పరిస్థితుల్లో హైదరాబాద్ లాంటి మహానగరాలకు వెళ్లి కోచింగ్ తీసుకొని జాబులు సాధించే వారిని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వాలు మారినా కొద్దీ విద్యార్థుల అవసరాల రిత్యా స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. సిరిసిల్ల స్టడీ సెంటర్ కు 5 ఎకరాల స్థలాన్ని,ఐదు కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు రాష్ట్ర స్థాయి పోటీలకు పోటీపడేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్టడీ సెంటర్లు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించిన వేములవాడ రూరల్ సీఐ

**సూర్య, బోయినపల్లి**



గత కొద్ది రోజులుగా మానువాడ మానేరు నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఫిర్యాదులు రాగా బుధవారం వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ బోయినపల్లి ఎస్సై రాజ్ కుమార్, పి ఎస్ ఐ అనిల్ తో కలిసి మానేరు నదిని పరిశీలించరు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎమ్మార్వో జారీ చేసిన వే బిల్లులను ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించి ఇసుక యజమానులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలింపు అనేది రెవిన్యూ అధికారులు అనుమతించిన నిర్దేశిత సమయం లోనే చేపట్టాలని, అట్టి సమయం ముందు కానీ తర్వాత కానీ ఏ ఒక్క ట్రాక్టర్ కూడా మానేరులోకి ఇసుక గురించి వెళ్ళినట్లయితే, ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని యజమానులను హెచ్చరించరు. యజమానులకు వారి ట్రాక్టర్ల యొక్క వే బిల్స్ ని అకస్మికంగా తనిఖీ చేసి ఏదైనా అవకతవకలు ఉన్నట్లయితే అట్టి ట్రాక్టర్ సీజ్ చేసి డ్రైవర్ ఓనర్లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరిస్తూ. అక్రమ ఇసుక రవాణాని ఎట్టి పరిస్థితుల్లోనే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ అన్నారు.

## మత్తుపదార్థాలు వ్యతిరేకంపై విద్యార్థులకు పోలీసుల అవగాహన

**సూర్య, ఇల్లంతకుంట**



ప్రపంచ మత్తు పదార్థల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల అవరణల్లో ఆ విద్యార్థులకు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ అవగాహన కల్పించారు. బుధవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల,కేరళ మోడల్ స్కూల్, వాణి విద్యానికేతన్ స్కూల్ నందు విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు. మత్తు పదార్థాల ద్వారా జరుగు అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య,ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు బాధ్యతలు చెప్పటి నేటితో సంవత్సరం పూర్తికగా,కలెక్టర్ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డ. గత సంవత్సరకాలంలో చేసిన అభివృద్ధి పనులపై మరియు తక్కువ ధరకే ఇసుక కొనుగోలు జరగాలని, కొన్ని గ్రామాలకు దగ్గర్లో ఉన్న వాగులో నుండి రీచ్ అందించాలని,బాలికల జడ్పిహెచ్ఎస్ పాఠశాల,బాలుర పాఠశాల,రెండు స్కూళ్ళు ఒకే దగ్గర మెర్జ్ చేయాలని పాఠశాలలో సీసీ కెమెరాలు మరియు గ్రౌండ్ చదును చేయాలని,ఇతర పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,ఎన్ ఎస్‌యూఐ జిల్లా నాయకులు మిడిదొడ్డి భాను కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 26 జూన్ 2025 4


ఆదివాసీ దప్పు చప్పుళ్ళతో

# మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ప్రజల కృతజ్ఞత

## - జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణానికి కృషి పట్ల హర్షం

**సూర్య, రాయికల్**

జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణానికి రూ.17.50 కోట్లు మంజూరుకు జీవన్ రెడ్డి కృషి చేయడం పట్ల జగన్నాథ్ పూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సాంప్రదాయ ఆదివాసీ దప్పు చప్పుళ్ళతో మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు.సంప్రదాయ డోలు చప్పుళ్ళతో జగిత్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఇందిరా భవన్ వరకు ర్యాలీ నిర్వహించి,పుష్పగుచ్ఛాలు అందించి,శాలువాలతో సన్మానం చేశారు.దశాబ్దాల వంతెన కల సాకారం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



**- ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ**

గతంలో ఎంత మంది నాయకులకు మొర పెట్టుకున్న మా మొర ఆలకించలేదని,జీవన్ రెడ్డి మా కోసం నిరంతరం మా వెంటే ఉంటూ అభివృద్ధికి కృషి చేశారు అని అన్నారు.మాకు భూములు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గతంలో బోర్నపల్లి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి, నిర్మాణం పూర్తి చేయించారని,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇచ్చిన ఇళ్లు మాత్రమే ఉన్నాయని, ఏ ప్రభుత్వం కూడా ఇల్లు మంజూరు చేయలేదన్నారు.ఎన్నో ఏళ్లుగా మీ వెంటే ఉన్నాం, భవిష్యత్తులో సైతం జీవన్ రెడ్డి వెంటే ఉంటాం అని నినదించారు. దశాబ్దాల మా కల జీవన్ రెడ్డితోనే సాధ్యమైంది అన్నారు. జీవన్ రెడ్డికి రుణ పడి ఉంటాం అని గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ**

నిరుపేద వర్గాలైన ఆదివాసీ లతో ఇరవై ఏళ్లుగా అనుబంధం ఉందని,తాగు నీటి సమస్య ఉందని నా దృష్టికి తీసుకు వస్తే పైపులు వేసి,సమస్య పరిష్కరించినని,ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని దృష్టికి తీసుకు వస్తే స్థానికంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2014లో రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ బోర్నపల్లి వంతెన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేయాలని కేసీఆర్ కు విన్నవించి,70 కోట్లు మంజూరి చేయించినానని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రజల స్థితిగతుల పై పూర్తి అవగాహనతో అప్పటికప్పుడు నిధులు మంజూరు చేశారు అని అన్నారు. వంతెన నిర్మాణంతో పాటు బీ టి రోడ్డు వేసేందుకు మొత్తం 17.50 కోట్లు మంజూరు చేశారని,వచ్చే ఏడాది వరకు వంతెన నిర్మాణం పూర్తి చేసి,వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.మీ బిడ్డగా భావించి,ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. దశాబ్దాల కల సాకారంపై హర్షం వ్యక్తం చేస్తున్నానని, భవిషత్‌లో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరుతో పాటు, మీకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి పాలనలో ఏకకాలంలో పంట సాగు సమయంలో రైతు భరోసా అందించి,చరిత్ర సృష్టించారని, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తాను అన్నాను. గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం నిరం తరం కృషి చేస్తాను అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జగన్నాథ్ పూర్, బోర్నపల్లి గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి వారాహీదేవి నవరాత్రి ఉత్సవాలు

**- పొలాస లలితామాత ఆలయంలో ఏర్పాట్లు**

**సూర్య జగిత్యాల అర్బన్**



సకల చరాచర సృష్టిని పాలించే సృష్టి స్థితి లయకారిని శ్రీ చక్రవాసిని, శ్రీ లలితమాత సైన్యాధిపతి వారాహీ దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమవుతాయని 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత దేవాలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు.జగిత్యాల రూరల్ మండలంలోని పొలాసలో కొలువై ఉన్న లలితమాత ఆలయంలో నేటి నుండి జూలై 5 వరకు వారాహీదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని స్వరూప అన్నారు. కావున భగవత్ భక్తులు అమ్మవారి ఉత్సవాలను తిలకించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని, ఇట్టి కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని స్వరూప తెలిపారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయన్న ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నిరుద్యోగులకు జూన్ 28న కోరుట్ల పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ 20వ, వార్డు ఇంచార్జీ భూపెల్లి నగేష్ అన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 28న ఉదయం 10:00గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు 50కి పైగా ప్రముఖ కంపెనీలను ఆహ్వానించి సుమారు రెండు వేలకు పైగా ఉద్యోగాలను కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారని, కోరుట్ల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులు పదవ. తరగతి ఇంటర్మీడియట్, డిప్లొమా ఐటిఐ, ఫార్మసీ,డిగ్రీ, ఇంజనీరింగ్,పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల పట్టణ 20వ వార్డు ఇంచార్జీ భూపెల్లి నగేష్, నాయకులు బింగి సంతోష్, కటుకం రవి నూనె పోశెట్టి,నూనె రాములు,బింగి మహేష్,దువ్వ సత్యనారాయణ తది తరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పాలిసెట్-2025 సర్టిఫికెట్ల పరిశీలన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో 2025–26 సంవత్సరానికి ప్రవేశం కోసం పాలిసెట్–2025 స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన ఈ నెల 26 నుండి 29 వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరిగేల అశోక్ తెలిపారు. ఉదయం 10 నుంచి 5 గంటల వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని వివరించారు. ఈ నెల 26 నుంచి జూలై 01 వరకు వెబ్ ఆప్షన్లు సమర్పించాలన్నారు. అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, జిరాక్స్ కాపీలతో తమ స్లాట్ బుక్ చేసుకున్న సమయంలో మాత్రమే హాజరు కావాలని సూచించారు.మిగితా వివరములకు సిస్టం అడ్మినిస్ట్రేటర్ డా.సాయి మధుకర్ సెల్ 8121513671ను సంప్రదించగలరన్నారు.

## ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయునికి డాక్టరేట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ లో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినారు. అనంతుల రవీందర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అభినందించారు.

## గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య మల్లాపూర్**



ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెంది న దికొండ శ్రీధర్ గౌడ్ (39) కల్లుగీత కార్మికుడు సోమవారం సాయంత్రం ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి పోయాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు వెంటనే మెట్‌పల్లిలోని ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన శ్రీధర్ గౌడ్‌ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- సారంగాపూర్ ఎస్సై గీత**

**సూర్య సారంగాపూర్**



గ్రామాల్లో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సారంగాపూర్ ఎస్సై గీత అన్నారు. బుధవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.చెడు వ్యసనాల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ గురించి వ్యాసరచన పోటీలు,చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై రమేష్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**- పెగడపల్లి ఎస్ఐ ఇ కిరణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆంటీ డ్రగ్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు, యువత, గంజాయి, డ్రగ్స్ లాంటి జోలికి వెళ్లకుండా, యువత పెడదారిన పట్టకుండా తమ ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. డ్రగ్స్ వల్ల ఎందరో జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వాటి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ లేని తెలంగాణ సమాజాన్ని నిర్మించాలని ఎస్సై పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వినయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల్లో చైతన్యం రావాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**

యాదవుల్లో చైతన్యం రావాలని యాదవుల అందరం కలిసికట్టుగా పోరాటాలు చేద్దామని యాదవ సంఘం అడక్ కమిటీ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు ఘన వేణి మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో యాదవ సంఘం భవనంలో యాదవులతో సమావేశం నిర్వహించి యాదవ సంఘం సభ్యులతో సభ్యత్వ నమోదు చేశారు. ప్రతి యాదవ కులస్తుడు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు ముక్కెర భీమయ్య, చిన్న నరసయ్య, గొర్రె మహేందర్, పంతంగి చిన్న వెంకటి, ముక్కెర రమేష్, గట్టు మల్లయ్య, ముక్కెర పెద్ద మల్లయ్య, రేవటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 26 జూన్ 2025


# గొర్రెలతో గాంధీ భవన్‌కు వెళ్లడంలో దురుద్దేశం లేదు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈనెల 23న హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ కు గొర్రెలతో వెళ్ళడంలో ఎలాంటి దురుద్దేశం లేదని యాదవ సంఘం నాయకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ మాట్లాడారు. గత 20 నెలలుగా గొర్రెలు, మేకలు, పశువులకు సంబంధించిన మందులను వాటి బాగోగులను పశుసంవర్ధక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ప్రభుత్వంలో యాదవుల పాత్ర లేకుండానే ప్రభుత్వము నడుస్తున్నదని ఆవేదనతో నిరసన మాత్రమే తెలిపినట్లు చెప్పారు. యాదవుల పాత్ర లేకుండా ప్రభుత్వాలు నడవలేదని, కానీ రెండుసార్లు



మంత్రివర్గ విస్తరణ జరిగినా కూడా మంత్రి వర్గంలో స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో ఒక్కటి కూడా అందించలేదని పార్టీ పదవుల్లో కూడా యాదవుల ప్రాతినిధ్యం లేకుండా ఉన్నదని అవమానంగా, అగౌరవంగా భావించి మా ఆవేదనను ప్రభుత్వానికి, కన్నతల్లి అయిన కాంగ్రెస్ పార్టీకి తెలియజేయాలనే ఉద్దేశంతో గొర్రెలను గాంధీభవన్ కు తోలుకొని వెళ్లినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే నామినేటెడ్ పదవులలో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని, పశు సంవర్ధక శాఖకే ఒక మోడల్ జిల్లాగా పేరొందిన పెద్దపల్లి జిల్లాను పరిగణలోకి తీసుకొని ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులను అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల అభివృద్ధి సమైక్య చైర్మన్ పదవిని పెద్దపల్లి జిల్లాకు కల్పించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబుపై ఉన్నదని అభిప్రాయపడ్డారు. నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ బాధ్యత తీసుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ తరపున విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీలు అయిన బిఆర్ఎస్, బిజెపి యాదవులకు పార్టీ పదవులలో, నామినేటెడ్ పదవులలో మా దామాషా ప్రకారం పదవులను ఇవ్వని పక్షంలో బిజెపి, బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యాలయాలను పెద్ద ఎత్తున గొర్రెలు, మేకలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జికేఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నాగరాజ్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి యాదవ్, దొంగతుర్తి మాజీ ఎంపీటీసీ దాడి సదయ్య యాదవ్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తు మీ చేతుల్లోనే

**- తాహసిల్దార్ జగదీశ్వరరావు, ఎంఈఓ మహేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యార్థులు మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ లు అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, శ్రీరాంపూర్ పాఠశాలలో "ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి - సమాజ భాగస్వామ్యం" కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరాంపూర్ ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు విద్యా సామాగ్రి తహశీల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, శ్రీరాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్ సునీత ల చేతుల మీదుగా రూ.12000/- విలువ చేసే విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు (CWSN ) అందించే %యూవీ% కిట్ ను ఇనుగాల అక్షిత తండ్రి నరేష్ శ్రీరాంపూర్ కు అతిథులచే అందించారు. ఈ విద్యా సామాగ్రి విద్యా దాతలు శ్రీమతి నరెడ్ల వీరలక్ష్మీ రిటైర్డ్ టీచర్, భూసారపు కృష్ణ సాఫ్ట్వేర్ ఇంజనీర్ మరియు కీ.శే.ప్రతాప లక్ష్మీ హుజురాబాద్ గార్ల సహకారంతో ఒక సంవత్సరానికి సరిపడా నోట్ బుక్స్, బ్లూ, బ్లాక్ పెన్నులు, పెన్సిల్స్, షార్పెనర్స్, రబ్బర్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చక్కగా క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలను వినియోగించుకొని వారికి విద్యాబుద్ధులు నేర్పించే మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల సేవలు ఉపయోగించుకోవాలని, సమాజ భాగస్వామ్యం పెరగాలని కోరారు. పాఠశాలలో గత సంవత్సరం ఉన్న విద్యార్థుల సంఖ్య 17 నుండి ఈ సంవత్సరం 35 మంది విద్యార్థుల సంఖ్య పెంచినందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులను,ఉపాధ్యాయులను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యా దాతలు అందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయుల,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు,IERPఉపాధ్యాయురాలు శ్రీలత, తల్లిదండ్రులు, AAPC చైర్పర్సన్ టి.మౌనిక,సభ్యులు, పాల్గొన్నారు.

## బాలసదనం సూపరింటెండెంట్ నియామకాల్లో అవకతవకలు అవాస్తవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బాలసదనం సూపరింటెండెంట్ నియామకాల్లో అవకతవకలు అవాస్తవమని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అనాధ బాలికల ఆశ్రమం కల్పించడానికి 2021 సంవత్సరంలో ప్రభుత్వం బాలసదనం మంజూరు చేసిందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల సదనం ప్రారంభించి, జిల్లాలోని అనాధ బాలలు, పాక్షిక అనాధ బాలల వివరాలను సేకరించి వారిలో అవసరం ఉన్న 48 మంది బాలలను బాల సదనంలో చేర్పించామని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సూపరింటెండెంట్ తో సహా అన్ని ఉద్యోగాలు అవుట్సోర్సింగ్ లో మాత్రమే మంజూరు అయ్యాయని, 48 మంది పిల్లల ఆలనా పాలన చూసుకోవడానికి 24 గంటల ఉద్యోగుల పర్యవేక్షణ అవసరం ఉందని, ఇందు కోసం ప్రస్తుతం జిల్లా బాలల సంరక్షణ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను రీ- ఎంగేజ్ చేసుకున్నామని, ఎలాంటి కొత్త నియామకాలు జరగలేదని జిల్లా సంక్షేమ అధికారి పేర్కొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వారసత్వంగా రావలసిన మా భూమిని ఎక్కువగా పట్టా చేయించుకున్న వారి నుండి మాభూమిని మాకు ఇప్పించాలని పెద్దపల్లి మండలం కొత్తపల్లికి చెందిన నెత్తెట్ల ఓదెలు, సదయ్య, శ్రీనివాస్, రజిత అధికారులను వేడుకున్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబరు 369/2/1లో మాకు ఉండాల్సిన భూమి కంటే తక్కువగా ఉందని వాపోయారు. ఆభూమిని మా బంధువులు అయిన నెత్తెట్ల సదయ్య, బాపు పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. మా భూమిని తిరిగి మాకు పట్టా చేయమంటే నెత్తెట్ల సదయ్య, బాపు, రాజ్ కుమార్ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. మా భూములకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు నిర్వహించినా మాకు న్యాయం జరగడం లేదని, రెవెన్యూ, పోలీసు అధికారులు జోక్యం చేసుకుని మా భూ సమస్య పరిష్కరించాలని కోరారు.

## కామరతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడుకు అనుబంధ గ్రామమైన లలిత పల్లి బుధవారం గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ మహంకాళి, బీరప్ప స్వామి కామరాతి మహెూత్సవంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. యాదవులు ఆరాధ్య దైవంగా పూజంచే బీరన్న కామరాతి ఉస్తావాల్లో పాల్గొనడం సంతోషం గా ఉందన్నారు. అయన తో యాదవ సంఘం అధ్యక్షుడు మండల చిన్న గట్టయ్య, కోరుకంటి వెంకటేశ్వర్ రావు, నరహరి సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, రాములు, పోచాలు, సమ్మయ్య, రాజయ్య, సంపత్,రమేష్, ఆంజనేయులు, కుమార స్వామి, మల్లయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

## ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కుల పంపిణీ

**సూర్య మంథని**



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు అకాడమీ ముద్రించిన పాఠ్య పుస్తకాలతో పాటు శ్రీ సీతా రామ సేవ సదన్ అందించిన నోటు బుక్కులను విద్యార్థులకు బుధవారం ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వకళాశాలలో చదివే వారికి వేల రూపాయలు విలువైన అకాడమీ పుస్తకాలని అందించామన్నారు. ప్రైవేటు సంస్థలకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొంది తాము అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాలొన్నారు.

## ఆదర్శలో అతిథి అధ్యాపకుల నియామకానికి ఆహ్వానం

**సూర్య జూలపల్లి**

పెద్దాపూర్ ఆదర్శ పాఠశాలలో పీజీటీ ఎకనామిక్స్,టీజీటీ హిందీ అతిథి అధ్యాపకుల నియామకానికి నేడు డెమో నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ షాదుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, బిఈడి అర్హతతో పాటు బోధన అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నేడు తెలంగాణ మోడల్ స్కూల్ పెద్దపూర్‌లో జరిగే డెమోకు నేరుగా హాజరు కావాలని తెలిపారు.

## పౌర హక్కుల సంఘం నాయకుల నిరసన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి జిల్లా కేంద్రం అమరవీరుల స్థూపం వద్ద పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ నిర్బంధానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డుపెల్లి రవి మాట్లాడుతూ ఇందిరా ప్రభుత్వం 1975 జూన్ 25 అర్ధరాత్రి ఎమర్జెన్సీ ప్రకటించి 21నెలల కాలం ఎమర్జెన్సీని కొనసాగించడంతో భారతదేశంలోని ప్రజలకు, పౌర ప్రజాస్వామిక హక్కులను హరించి భారతదేశ వేలాదిమంది ప్రజలను బందీలుగా చేసి హక్కులను కాలరాసి అనేక చిత్రహింసలకు గురిచేసిందన్నారు. నాటి నుండి నేటి వరకు క్రూరమైన చట్టాలను తీసుకువచ్చి ఎమర్జెన్సీ తర్వాత 1985 టాడా చట్టాన్ని 2002లో పోటా చట్టాన్ని 2004 నుండి ఊపా చట్టాన్ని తీసుకువచ్చి 2024 వరకు క్రూరమైన చట్టాన్ని అమలుపర్చి ప్రజలు, కళాకారులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మేధావులను ఉపా చట్టంతో నిర్బంధించారని అన్నారు. ఆపరేషన్ గ్రీన్ హంట్, సమాధాన్, ఆపరేషన్ పహార్ ని కొనసాగించి 2025 జనవరి 1 నుండి ఆపరేషన్ కగార్ పేరుతో 560 మంది ఆదివాసీ ప్రజలను, విప్లవకారులను ఎన్కౌంటర్ల పేర హత్య చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు నారా వినోద్, సహాయ కార్యదర్శి రెడ్డి రాజుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటడంతో పాటు
# వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు
**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**


వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, శానిటేషన్, సీజనల్ వ్యాధులు,ఇందిరమ్మ ఇండ్లు సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 48లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి శాఖ మొక్కలు నాటడం కొరకు స్థలాల ఎంపిక జూన్ 30 వరకుపూర్తి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్, కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. 2 మీటర్ల ఎత్తు ఉండేటట్లు చూడాలన్నారు. అదేవిధంగా విద్యుత్ వైర్లు స్తంభాల కింద మొక్కలు



నాటడానికి వీలులేదని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఇంది రమ్మ ఇండ్లు ప్రభుత్వ ఇచ్చిన కొలతల ప్రకారం ఉండేటట్లు ముగ్గులు పోయించాలి పనులు వేగవంతం చేయించాలి రాష్ట్రంలోనే మన జిల్లా ముందుండేలా చూడాలని ఆగస్టు 15 వరకు పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి. శానిటేషన్ ప్రతి మండలంలో గ్రామాలలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ గ్రామాలలో వార్డ్ వార్డులకు ఎప్పటిక ప్పుడు పరిశుభ్రంగా డాక్టర్లో తడి చెత్త పొడి చెత్త ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్కు పంపిం చాలి.ఉండేలా నీటి నిల్వలు చోట ఆయిల్ బాల్ బ్లీచింగ్ పౌడర్ చూడాలని అధికారులకు ఆదేశించారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అలాగే గ్రామాలలో ఆశ వర్కర్లకు ఇంటింటి ఫీవర్ సర్వే లు చేయాలని వ్యాధులకు సంబంధిత మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులకు వన మహోత్సవం ఇందిర ఇండ్లు శానిటేషన్ ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు ఆట నిలిచి ఉన్న వార్డులలో ఆయిల్ బాల్స్ శానిటేషన్ తప్పకుండా ఏర్పాట్లు చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం వ్యతిరేక దినంగా మౌన ప్రదర్శన

**సూర్య సిరిసిల్ల టౌన్**




ప్రజాస్వామ్యాన్ని,పత్రికా స్వేచ్ఛను కూని చేసిన దినం కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ దినమని భువన గిరి మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ అన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని నిర్వహించారు.భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు మౌన ప్రదర్శన, ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం దేశంలో ఎమర్జెన్సీని విధించి చీకటి రాజ్యాన్ని కాంగ్రెస్ పార్టీ తెచ్చిందని అన్నారు.ఇందిరాగాంధీ పదవీ కాంక్ష కోసం 21 నెలల పాటు దేశంలో ఎమర్జెన్సీని విధించి 99 సార్లు రాష్ట్రపతి పాలన అమలు చేశారని తెలిపారు.ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యాన్ని, పత్రిక స్వేచ్ఛను హరించారని, వ్యతిరేక వార్తలు ప్రచురితమైతే జర్నలిస్టులపై నిర్బంధ కాండ కొనసాగినట్లు తెలిపారు.ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ మినహా అన్ని పార్టీల వారు ఉద్యమాలు లేవనెత్తారని వారం దరినీ జైలు పాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని నరసయ్య గౌడ్ తెలిపారు.రాజ్యాంగాన్ని కూనిచేసి ఎమర్జెన్సీని విధించిన నాయకులే ఇప్పుడు భారత రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగు తున్నారని ఇది సిగ్గుచేటని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ విధించిన ఎమర్జెన్సీకి నేటికీ 50 సంవత్స రాల బ్లాక్ డే గా సంవిధాన్ హత్య దివస్ రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో నిరసన మౌన ర్యాలీ చేపట్టినట్లు నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమానంతరం ఎమర్జెన్సీ సమయంలో జైలు పాలైన ఇద్దరు వ్యక్తులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,అల్లాడి రమేష్, పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి కర్నే హరీష్,బిజెపి పట్టణ అధ్యక్షుడు ధూమాల శ్రీకాంత్,గజబీకార్ చందు, మిరియాల్ కార్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటు చేయండి
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పిల్లల వైద్యానికి సంబంధించిన పిడియాట్రిక్ విభాగంలో నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డ్రగ్ స్టోర్, సెంట్రల్ ల్యాబ్, చిన్నపిల్లల విభాగం, చర్మ చికిత్స ఓపి, ఇతర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల విభాగంలో నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లల కోసం



అవసరమైన వార్మర్లను వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. జనరల్ ఆసుపత్రిలో డ్రగ్ స్టోర్, ల్యాబ్ వైద్య పరీక్ష రికార్డులను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని అన్నారు. ల్యాబ్ నుంచి వైద్య పరీక్షల ఫలితాలు గంట సమయంలో వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్ స్టోర్ లో గడువు ముగిసిన మందులు పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ సేవలు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. అనంతరం రూ.142 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ మాసంతానికి పూర్తి స్థాయిలో ఆసుపత్రి నిర్మించి సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, గోదావరిఖని ఆసుపత్రి ఆర్ఎంఒ డాక్టర్ రాజు, ఇతర అధికారులు ఉన్నారు.

## వ్యవసాయ బావిలో దూకి మహిళా ఆత్మహత్య


**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కొలుకుల లక్ష్మి గత కొద్దిరోజులుగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న లక్ష్మీబుధవారం తెల్లవారుజామున వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకొంది. గ్రామస్తులకథనం ప్రకారం క్యాన్సర్ బారిన పడ్డ లక్ష్మి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతురాలికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు కోడలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తైక్వాండో నేషనల్ చాంపియన్ షిప్ 2025

**సూర్య కరీంనగర్**



ఈనెల 23, 24, 25వ తారీకు లలో నేషనల్ తైక్వాండో చాంపి యన్ షిప్ జూనియర్స్45వ క్యూరిగి బీ 15వ పూమ్సే, సబ్ జూనియర్స్ 39వ క్యూరిగి బీ 13వ పూమ్సే.గర్ల్స్ అండ్ బాయ్స్కు ఉత్త రాఖండ్ రాష్ట్రం హరిద్వార్ నగరంలోని ప్రేమ్ నగర్ ఆశ్రమంలో జరి గాయి. ఈ చాంపియన్ షిప్లో కరీంనగర్ ప్రాంతానికి చెందినటువంటి సూర్య తైక్వాండో విద్యార్థి పెద్ది పార్థుకు సిల్వర్ మెడల్ వచ్చింది అని సూర్య తైక్వాండో కోచ్ పెండ్లి రాజేందర్ తెలియజేశారు.

## గ్రానైట్ క్వారీలలోని ఎక్సప్లోసివ్ మాగజైన్స్లలో ఏఎస్పి శుభమ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీ

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని గట్టుభూ త్కూరు, ఒద్యారం, గర్షకుర్తి, చిన్న అచ్చంపల్లి గ్రామంలోని గ్రానైట్ క్వారీలలోని ఎక్సప్లోసివ్ మాగజైన్స్లలో కరీంనగర్ రూరల్ ఏఎస్పి శుభమ్ ప్రకాష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. క్వారీలలో ఉపయోగించే పేలుడు పదార్థాలు వాటి కాలం చెల్లిన, నిల్వ సరఫరా, లైసెన్స్ లాంటి అనుమతులకు సంబంధించిన పత్రాలు తనిఖీ చేశారు.గ్రానైట్ పగులగొట్టడానికి అవలంబించే విధానాలు లాంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు, ఈ తనిఖీలలో చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్కు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్లో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మురళీ నాయక్ తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు కలిగి, కనీసం ఏడైనా విద్యార్హత ఉన్న మహిళ అభ్యర్థులు ఈ నెల 27 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని అన్నారు.

## అనిల్ గౌడ్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య సెంటినరీ కాలనీ**



హైదరాబాద్లో నిమ్స్ హాస్పిటల్ లో కమాన్ పూర్ మండలం కమాన్ పూర్ గ్రామానికి హను మాన్ నగర్కు చెందిన గౌడ సంఘం అధ్యక్షుడు నాగునూరి నరసయ్య కుమారుడు, నగునూరి అనిల్ గౌడ్ని మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ అల్లూ పరామర్శించారు. అనిల్ గౌడ్ మెదడులో రక్తం క్లాట్ అవ్వడంతో పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### అవినీతి తిమంగలం - అవినీతి అనకొండ

# అవినీతికి కేరాఫ్ మాజీ మేయర్ సునీల్ రావు

### - బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్**

మాజీమంత్రి కరీంనగర్ అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు గంగుల కమలాకర్‌ని విమర్శించే స్థాయి అవినీతి తిమింగలం అవినీతి అనకొండ అవినీతి కేరాఫ్ సునీల్ రావుకు లేదని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాకు వెల్లడించిన ఒక ప్రకటనలో తెలుపుతూ అధికార దాహం కోసం పార్టీలు మారి...అధికారం అనుభవించి ఆస్తులు సంపాదించుకున్నాక.. నమ్ముకున్నోళ్ళను నట్టేట ముంచే రకం సునీల్ రావుదని విమర్శించారు. గతంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి బండి సంజయ్ ఒక్క రూపాయి తేలేదని మీడియా సాక్షిగా చెప్పిన సునీల్ రావు నేడు కరీంనగర్ అభివృద్ధి అంతా బండి సంజయ్ చేశాడనడం హాస్యాస్పదం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేయర్ గా ఐదు సంవత్సరాలు ఉండి బిఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెట్టిన ఘనత సునీల్ రావుదని విమర్శించారు. మేయర్‌గా ఐదు సంవత్సరాల కాలంలో ఎంత సంపాదించావో.. విదేశాల్లో కూడబెట్టిన ఆస్తులతో సహా నీ బండారాన్ని త్వరలో బయటపెడతామన్నారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తెచ్చింది వినోద్ కుమార్ అని



స్మార్ట్ సిటీ వచ్చినప్పుడు బండి సంజయ్ కుమార్ కార్పొరేటర్ గా ఉన్నాడని ఎన్నో సందర్భాల్లో చెప్పిన నీవు ఈరోజు బండి సంజయ్ జపం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అన్నం తినే వాళ్ళు ఇలా మాట్లాడారంటూ తీవ్రంగా హెచ్చరించారు. కలెక్షన్లకు కేరాఫ్‌గా ఉన్న నీవు గంగులను అయన చేసిన అభివృద్ధిని విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. గంగులకు నీకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది నీవా గంగులను విమర్శించేది నీ అవినీతి సంపాధన నీవు ఏ విధంగా సంపాదించినవో ప్రజలకు అర్థం అవుతుందన్నారు. నీతి నిజాయితీ లేని రాజకీయ వ్యభిచారివి నీవు నీలాంటి అవినీతిపరునికి కరీంనగర్ ప్రజలు ప్రజాకోర్టులో శిక్ష తప్పదు ఇక కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి ద్వితీయ శ్రేణి నాయకులు లేక ఊసరవెల్లి సునీల్ రావును చేర్చుకొని ఆయనతో మీడియా సమావేశం పెట్టించే స్థాయికి దిగజారడని విమర్శించారు. బండి సంజయ్ నీ సీట్ కే సునీల్ రావు ఎసరు పెట్టగలడు జాగ్రత్త అని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి బండి సంజయ్ అవగాహన లేక చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు. బిజెపి కాంగ్రెస్ ఒకటేనని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెనకేసుకొస్తుంది బిజెపి అని.. మీ చేష్టలను బట్టి చూస్తే ప్రజలకు అర్థం అవుతుందన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి.. కరీంనగర్ ప్రజలకు ఒక్క రూపాయి కూడా తెలియదని.. కరీంనగర్ పట్టణ ప్రజలకు గుదిబండగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యను తీరుస్తా అని నేటికీ తీరకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా..కెసిఆర్‌ను కేటీఆర్‌ను విమర్శించకుండా.. నీ చుట్టూ ఉన్న అవినీతి నాయకులను పక్కనపెట్టి ఇప్పటికైనా కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధిపై కృషి చేయాలని బండి సంజయ్‌కి సూచించారు.

---

### 27న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే

# ధర్మాను విజయవంతం చేయండి

### - డిటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాల పిలుపు

**సూర్య కరీంనగర్**

ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, చకినాల రామ్ మోహన్‌లు, టిపి టిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్యలు జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో పిలుపునిచ్చారు. జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలని, విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర



కార్యదర్శి వైద్యుల రాజి రెడ్డి మాట్లాడుతూ విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విదేశీ ప్రైవేట్ విశ్వ విద్యాలయాలను అనుమతించకూడదని, ప్రభుత్వ పాఠశాలలన్నింటిని రెసిడెన్షియల్ పాఠశాలలుగామార్చాలని తెలిపారు. టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్స్ అర్కాల శ్రీనివాస్, కోట రామస్వామిలు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని, విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, రమేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేసి, ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడపాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 27 నా హైద రాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు విద్యా పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాల కార్యకర్తలు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.శంకర్, ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు రఘు శంకర్ రెడ్డి, నారాయణరెడ్డిలు, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు రాము, టిపిటిఎఫ్, డిటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

---

## మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**సూర్య కరీంనగర్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిదాతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని చిన్నపిల్లల వార్డును సందర్శించి అక్కడ స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ఓఆర్ఎస్, జింక్ కార్నర్‌ను చిన్న పిల్లల వార్డు అధికారి డాక్టర్ కళ్యాణి, డాక్టర్ పవిత్రతో కలిసి ప్రారంభించారు. అక్కడి చిన్నపిల్లల వార్డులో పిల్లల అనారోగ్య సమస్యలను వారికి అందుతున్న చికిత్సలను తెలుసుకొని వార్డు పరిశుభ్రతను పరిశీలించారు. తర్వాత ఆర్ బి ఎస్ కే కార్యక్రమం కింద నడుస్తున్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌లో అక్కడి పోషకాహార పునరావాస కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను, ఇతర రికార్డులను వెరిఫై చేసి అందులో తీవ్ర పోషకాహార లోపంతో, బరువు తక్కువ సమస్యలతో చికిత్స పొందుతున్న చిన్నారులను



వారికి అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ సాజిద, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ పవిత్ర, సరస్వతి, మాతా శిశు ఆరోగ్యకేంద్ర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

---

## వస్తువుల వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాక్టర్ రాగిణి పుట్టిన రోజు సందర్భంగా పూరి గుడిసెల్లో నిరుపదించే మహిళలకు పిల్లలకు అన్న ప్రసాద వితరణ, పిల్లలకు పలకలు,మహిళలకు చీరలు, పిల్లలకు డ్రెస్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గోవడం జరిగింది.

## జడ్జిగా ఎంపికైన మానసకు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన హుజురాబాద్ పట్టణానికి చెందిన బత్తుల మానసను ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు బుధవారం హుజురాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనము నుండే చదువు మీద పట్టు ఉండి ఉన్నత లక్ష్యం నెరవేరాలని ఎంతో కష్టపడి సివిల్ జడ్జ్‌గా ఎంపిక కావడం హుజురాబాద్ ప్రాంతానికి గర్వకారణం అని, ప్రతి వ్యక్తి ఉన్నత లక్ష్యంతో చదివితే ఏదైనా సాధించవచ్చని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆమె అభివృద్ధికి తోడ్పడిన మామ బత్తుల మనోజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు పాక సతీష్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డిటిఎఫ్ నాయకులు పి.ఈశ్వర్ రెడ్డి, రుద్రారపు కుమార్, పసుల స్వామి, తూము వెంకట రెడ్డి, టి. మాధవ రావు, సందెల వెంకన్న, తాళ్లపల్లి అమరేందర్, అంబాల రవీందర్, చందర్, సత్యరాజ్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లో ఉపాధి కల్పించాలని లారీలను అడ్డగించి ధర్నా

**సూర్య, వీణవంక**



మానేరు ఇసుక రీచ్‌లో తమ గ్రామస్థులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ లారీలను అడ్డుకుని ధర్నా చేసిన సంఘటన బుధవారం వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలంలోని కొండపాక ఇసుక రీచ్ నుంచి హిమ్మత్ నగర్ గ్రామం మీదుగా హైదరాబాద్‌కు లారీలలో ఇసుక రవాణా జరుగుతుంది. కాగ రీచ్‌లో లారీలకు పరదాలు, తాళ్లు కడుతూ కొండపాక గ్రామస్థులు ఉపాధి పొందుతున్నారు. కాగా లారీలకు పరదాలు, తాళ్లు కట్టే పనులలో హిమ్మత్ నగర్ గ్రామస్థులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ లారీలను ఆపి ధర్నాకు దిగారు. మూడు గంటల పాటు ధర్నా చేయడంతో లారీలు భారీగా నిలిచిపోయాయి. ఎస్ఐ ఆవుల తిరుపతి వెళ్లి వారితో మాట్లాడి రీచ్ నిర్వాహకులతో మాట్లాడుకోవాలని సూచించి ధర్నా విరమింపజేశారు. ఈ ధర్నాలో నాయకులు గెల్లు మల్లయ్య యాదవ్, సంపత్ రెడ్డి, గట్టయ్య, రమేష్, భాస్కర్, భారీగా గ్రామస్థులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్లో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి స్కూల్లో మాధకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాలను పురస్కరించుకొని చొప్పదండి పోలీస్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ కు ఎవరు బానిసలు కావద్దని, డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాంబరాజు,ఇన్చార్జి మేడిశంభయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమన్వయంతో నగర అభివృద్ధి

## - పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత - ఫైళ్ళ కదలికలో వేగం పెంచాలి
## - అధికారుల్లో జవాబుదారీతనం ఉండాలి
## - నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరపాలక సంస్థ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నగర సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. నాళాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి వరద నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేసే వారిపై నిఘా ఉంచి జరిమానా విధించాలని సూచించారు. అవసరమైన చోట పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూడళ్ళలో అభివృద్ధి పనులు, డివైడర్ల నిర్మాణం, మొక్కల పెంపకం, వాటి నిర్వహణ వాటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నగరంలోని పార్కులు, వాకింగ్ ట్రాక్స్ సమగ్ర నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ లపై ఆక్రమణలు లేకుండా చూడాలని తెలిపారు. కాంట్రాక్టర్లకు షెడ్యూల్ ప్రకారం పారదర్శకంగా చెల్లింపులు జరగాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుండి హెల్ప్ లైన్ నంబర్లకు వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో ఫైళ్ల కదలికలో వేగం పెంచాలని, అధికారులు జవాబుదారితనంతో విధులు నిర్వహించాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ కాల పరిమితి ముగిసిన పలు నిర్వహణ పనులకు టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యకలాపాలు కొనసాగించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్సులు పొందని వారు సుమారు 9500 మంది ఉన్నట్లుగా సమాచారం ఉందని, వీరంతా ట్రేడ్




లైసెన్స్ పొందే విధంగా చూడాలని అన్నారు. నగరంలో ఎక్కడా అనధికార హోర్డింగ్ ఉండ కూడదని అన్నారు. భవనాల నిర్మాణ సమ యంలో మెటీరియల్ రోడ్ల పైన వేయకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేకుండా రోడ్లను కటింగ్ చేస్తే జరిమానా విధించాలని అన్నారు. నివాసయోగ్యమైన భవనాలకు అనుమతి పొంది వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగిస్తే వాటిని కమర్షియల్ గా మార్చాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు వేణుమాధవ్, ఖాదర్ మొహినుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యాదగిరి, సంజీవ్ పాల్గొన్నారు.

# కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీక్షా సమావేశము

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జోన్ పరధిలోని 5 రీజియన్లకు చెందిన రీజనల్ మేనేజర్లు, రీజియన్ల వారిగా కరీంనగర్ – బి. రాజు, రీజనల్ మేనేజర్, ఎస్. భూపతిరెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ), పి. మల్లేశం, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్ ), ఆదిలాబాద్ – ఎస్. భవాణీ ప్రసాద్, రీజనల్ మేనేజర్, డి. శ్రీహర్ష, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), వరంగల్ – శ్రీ డి. విజయభాను, రీజనల్ మేనేజర్, కె. భానుకిరణ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), ఖమ్మం – ఎ. సరిరాం, రీజనల్ మేనేజర్, వి. మల్లయ్య, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్ అండ్ మెకానికల్), నిజామాబాద్ – టి. జ్యోత్స్న, ఎస్. మధుసూధన్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆరరేషన్స్ ), ఎ. విలాస్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్, కరీంనగర్ జోన్, పి. స్వప్న కుమారి, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, కరీంనగర్ జోన్, శ్రీ ఎస్. ప్రణీత్, వర్క్స్ మేనేజర్, కరీంనగర్ జోనల్ వర్క్ షాప్, కరీంనగర్ లతో డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ లోని సమావేశ మందిరములో జోన్ సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో జోన్లోని అన్ని రీజియన్ల పనితీరును సమీక్షించి ప్రయాణీకులకు ఎల్లవేళలలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా బస్సులను సమకూర్చాలని సూచించారు. వివిధ



రీజియన్లలో నడుస్తున్న ఎలక్ట్రికల్ బస్సుల పనితీరును సమీక్షించారు ( కరీంనగర్, నిజామాబాద్, వరంగల్). ప్రమాదాల నివారణ చేపట్టవలసిన చర్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె. యుగంధర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారి కార్యాలయ సూపర్వైజర్ బోయెజ్ కుమార్ పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా ఎస్పి అశోక్ కుమార్ కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించా–రు.సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. %బూౡా% ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5%ం% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5%ం% ఇంప్లిమెంటేషన్ చేయాలని



సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సురేష్ బాబుకి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటి కప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్ర మంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు ,%ంజ=దీ% ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సి .ఐ సురేష్ బాబు ఎస్సై లు శ్రీకాంత్ శ్యామ్ రాజ్,నవీన్, రామచంద్రం, సుప్రియ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎంపి చేసిన వైద్యం వికటించి అపస్మారక స్థితిలోకి బాలిక

### - ఆర్ఎంపి పై కేసు నమోదు

**సూర్య, చందుర్తి**




చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో బాలిక వైద్యం పై నిర్లక్ష్యం వహించగా ఆర్.ఎం.పి పై కేసు చేశారు, గురువారం రోజున కిష్టంపేట గ్రామానికి చెందిన కదురిక సరిత %ఖ/శీ% రమేష్ కూతురు అయిన మహాళ తన రెండు కాళ్లకు తేలు కుట్టిందని ఆర్.ఎం.పి డాక్టర్ సంజీవ్ కు ఫోన్ చేసి తెలుపగా అతడు వెంటనే వచ్చి కూతురు మహాళ రెండు కాళ్ళకు రెండు ఇంజక్షన్లు ఇచ్చి ఏం కాదు నయం అవుతుందని తెలిపి వెళ్ళిపోయాడు. మరుసటి రోజు ఉదయం తన కూతురు అపస్మారక స్థితిలోకి పడిపోగా డాక్టర్ సంజీవ్ సూచన మేరకు మహలను వేములవాడలోని ఓ పిల్లల ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్ ఆమె ఆరోగ్య స్థితిని పరిశీలించి పాప నాడీ వ్యవస్థ బలహీన పడిపోతుందని వెంటనే కరీంనగర్లోని ఏదైనా ఆసుపత్రికి తీసుకువెల్లాలని సూచించగా వారి కూతురిని ప్రతిమ ఆసుపత్రికి తీసుకువెళ్లి అడ్మిట్ చేయగా అక్కడ డాక్టర్లు అపస్మారక స్థితిలో ఉన్న వారి కూతుర్ని వెంటిలేటర్ పై చేర్చి చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. వారి కూతురికి ఇలా జరగడానికి కారణం ఆర్ఎంపి డాక్టర్ సంజీవ్ అని ఆ మహిళ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు చందుర్తి ఎస్సై జె రమేష్ తెలిపారు.

# ప్రధాన రహదారిపై మురుగునీరు

### - మురుగు నీటితో కాలనీవాసుల అవస్థలు
### - పట్టింపులేని అధికారులు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగేలగూడెం కాలనీ డబల్ బెడ్ రూమ్ కు వెళ్లేదారిలో గంభీరావుపేట– గొల్లపల్లి ప్రధాన రహదారిపై మురుగునీరు పారుతుంది. రహదారిపై మురుగునీరు వెళ్లడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగునీరు పేరుకుపోవడంతో ఇళ్లలోకి దుర్వాసన వస్తుందని రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లపల్లి వైపు వెళ్లే వాహనదారులు మురుగు నీటిని దాటుకుంటూ వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి మురుగునీటి సమస్యకు చర్యలు తీసుకోవాలని పలువురు కాలనీవాసులు కోరారు.

## సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం కర పత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ పేద విద్యార్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్ వారి ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ లో ఉచిత శిక్షణ కు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2025–26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు http://tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో మాత్రమే జులై 7 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులకు జులై 13 రోజున ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్ధులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10 నెలల పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావునా అర్హులైన జిల్లా అభ్యర్ధులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్, ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా శాఖ డైరెక్టర్ జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి

- రేర్ ఎర్త్ ఎగుమతులపై చైనా ఆంక్షలు.తయారీ రంగంపై తీవ్ర ప్రభావం, కేంద్రం జోక్యం చేసుకోవాలి

- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ కు వినతిపత్రం అందజేసిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య, మంథని**

రేర్ ఎర్త్ ఎగుమతులపై చైనా విధించిన ఆంక్షలు తెలంగాణలోని తయారీ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని, వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని ప్రత్యామ్నాయాలపై కేంద్రం దృష్టి సారించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.ఆ మేరకు బుధవారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో ప్రత్యేకంగా సమావేశమై వినతి పత్రం సమర్పించారు.ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తికి అవసరమైన రేర్ ఎర్త్ మాగ్నెట్లు, కీలక ముడి పదార్థాలు, రసాయనాలు ఎక్కువగా చైనా నుంచే దిగుమతి అవుతున్నాయి. ఈ తరహా పదార్థాల ఎగుమతులపై ఆ దేశం తాజాగా ఆంక్షలు విధించింది. ఆ ప్రభావం ఎలక్ట్రానిక్స్, ఈవీలు తయారు చేసే పరిశ్రమలపై పడిందని,రాబోయే రోజుల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్ర నష్టం వాటిలనున్నట్లు, ముఖ్యంగా తెలంగాణలో తయారీ రంగంపై ఈ ప్రభావం ఎక్కువగా పడుతుందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఎలక్ట్రానిక్స్, ఈవీ తయారీ పరిశ్రమలకు ఇబ్బంది కలగకుండా వాస్తవ పరిస్థితిని సమీక్షించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.




పారిశ్రామిక రంగం బలోపేతానికి సహకరించాలని, రాష్ట్రంలో పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ముఖ్యంగా హైదరాబాద్-నాగ్‌పూర్, హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-బెంగళూరు మరియు హైదరాబాద్-విజయవాడ ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వివరాలు వివరించారు. జహీరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద అవసరమైన మౌలికసదుపాయాల కోసం రూ.400 కోట్ల నిధులు పీఎం గతిశక్తి పథకం కింద మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. ఫ్యూచర్ సిటీఅభివృద్ధికి గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా హైదరాబాద్-వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ (%ఎజౌ×జ%) నిలిచిపోయిందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇందులో భాగంగాఉన్న ఫార్మా సిటీని ప్రభుత్వం ఇప్పుడు 'ఫ్యూచర్ సిటీ'గా అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ఇందుకు సహకరించాలని కోరారు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి సహా పలు నోడ్స్‌కు కేంద్రం నిధులు విడుదల చేసేలా చొరవ చూపాలని కోరారు. కేంద్రం ప్రతిపాదించిన 100 పారిశ్రామిక పార్కుల పథకం కింద తెలంగాణలో పార్కుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగాఉందని,ఇప్పటికే ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ అభిప్రాయాలు పంపినట్లు గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులకు తగిన నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు.దేశంలో డిజైన్ రంగాన్ని ఉద్దేశిస్తూ, మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తుల ద్వారా గ్లోబల్ గుర్తింపు సాధించేలా హైదరాబాద్‌లో జాతీయ డిజైన్ సెంటర్ (%డీఐఆ%) ఏర్పాటు చేయాలని రాష్ట్రం ప్రతిపాదించిందని అన్నారు. ఇది దేశవ్యాప్తంగా డిజైన్ థింకింగ్‌కు కేంద్రంగా మారుతుందన్నారు.ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేస్తోందని, కేంద్రంతో కలిసి వికసిత్ భారత్ 2047 లక్ష్యం సాధనలో రాష్ట్రం ముందుంటుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలి

- డీటీఎఫ్ ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి

**సూర్య,చొప్పదండి**

మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ హైదరాబాద్ లో నిర్వహించే ధర్నా కరపత్రం బుధవారం ఆవిష్కరించారు. అనంతరం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డి.టి.ఎఫ్.రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జి.పి.ఎఫ్. అమౌంట్, సరెండర్ లీవు బిల్లు, టిఎస్ జి.ఎల్.ఐ., ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యారంగంలో అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల భర్తీ చేయాలని,డైట్, బి.ఇడి. కళాశాలలో లెక్చరర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 27 న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ కానిగంటి రాజమౌళి మాట్లాడుతూడి.ఏ.లు ,పి.ఆర్సీ,సుదీర్ఘ కాలం పెండింగ్ లో పెట్టడం సరికాదని , ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరుగుతున్న జీవన వ్యయాలకనుగుణంగా ఎప్పటికప్పుడు డి.ఏ.లు, వేతన సవరణ ను ఏలాంటి జాప్యం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు.పార్ట్ టైం స్వీపర్ లను రెగ్యులర్ చేయాలని, మంత్రుల కమిటీతో జరిపిన చర్చల్లో భాగంగా ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (ఈ.హెచ్.ఎస్.) పథకాన్ని పరిమితి లేకుండా



అన్ని రకాల వ్యాధులకు ఔట్ పేషెంట్ చికిత్సకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డి.టి.ఎఫ్. రాష్ట్ర కౌన్సిలర్ సముద్రాల అంజయ్య, చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్, జిల్లా కౌన్సిలర్లు మెలుగురి శ్రీకాంత్ , ఎం.డి.షరీఫ్ పాఠశాల హెచ్ ఎం పైడిపల్లి లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- గ్రామ గ్రామాన జెండా గద్దెలు నిర్మించి జెం ఎగురవేయాలి
- ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీను (జగన్ )మాదిగ

**సూర్య, మల్యాల**

జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మించి జెండా ఎగరవేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు గంగారం అన్నారు బుధవారంమల్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నలవాల. సంజీవ్. మాదిగ ఆధ్వర్యంలో.మండల.ముఖ్య నాయకుల. సమావేశం నిర్వహించారువారు మాట్లాడుతూ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకే జులై 7న గ్రామ గ్రామాన జండా గద్దెలు నిర్మించాలి 30 గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డు తెప్పించడం వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు భరోసా నిలిచిన మహిళలపై హత్యలు అత్యాచారా లపై పొస్టా కొట్టు ఏర్పాటు పై తెల్ల రేషన్ కార్డు 4 నుంచి 10 కిలోలు పెంచడం ఎస్సీ ఎస్టీల ప్రమోషన్ల రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర కోసం అసలు బాసిన అమరుల కు అండగా నిలిచిన కాపాడలంలో ప్రజాస్వామ్యంలో అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం భారత దేశంలో మరింత సామాజానికి సేవ చేయడం కోసమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు మరో పోరాటానికి శ్రీకారం చుట్టబోతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుల బోనగిరి కిషన్ మాదిగ



జిల్లా కళాకారుల మాజీ అధ్యక్షులు మారంపల్లి లక్ష్మణ్ మాదిగ జిల్లా కళాకారుల ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క రాజన్న మాదిగ. మండల ప్రధాన కార్యదర్శి మోతుకుల నరసయ్య మాదిగ మండల కార్యదర్శి ముప్పారపు రవీందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు బొల్లి కిషన్ మాదిగ దొనకొండ కాంతాయ మాదిగ చిర్ర రాజమల్లు మాదిగ బదుగు అంజయ్య మాదిగ చెవుల మొండయ్య సిద్దంకి శీను తోడేటి బాబు మాదిగ .తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ జాతీయ హాకీ జట్టుకు మేఘన, సంతోషినీల ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



సబ్ జూనియర్ జాతీయ హాకీ జట్టుకు హుజురాబాద్ పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారినీలు తాళ్లపల్లి మేఘన, జంపాల శివ, సంతోషినీ లు ఎంపికైనట్లు హుజురా బాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, సెక్రటరి బొడిగె తిరుపతి లు తెలిపారు. గత నెల హైదరాబాద్ లోని రైల్వే స్టేడియంలో నిర్వహించిన సబ్ జూనియర్ ఉమెన్ జాతీయ స్థాయి ఎంపిక పోటీలో మంచి ప్రతిభ కనపరిచినందుకు వీరిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. వీరి ఎంపిక పట్ల జిల్లా హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గుద్దేలుగుల సమ్మయ్య, హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు యూసఫ్, భూసారపు శంకర్, వేముల రవి కుమార్, సాదుల శ్యాం సుందర్, రాజేష్, సాయి కృష్ణ, ప్రదీప్, కే. రాజేష్, విక్రం, కోచ్ విక్రమ్, వినయ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడిగా తిరుపతయ్య

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ శాతవాహన పురుషుల పొదుపు సమితి నూతన అధ్యక్షుడిగా కన్నెబోయిన తిరుపతయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా దొంత వెంకటయ్య ఎన్నికయ్యారు. బుధవారం పొదుపు సంఘం 29వ మహాసభ హుజురాబాద్ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా పొదుపు సంఘం ఆదాయ, వ్యయాలను, భవిష్యత్ కార్యక్రమాల గురించి కార్యవర్గం సభ్యులకు వివరించింది.

## తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా వేరే పేరుతో పాఠశాల నడిపిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న విద్య సంస్థ పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రె శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శ్రీ కాకతీయ పేరుతో అనుమతి ఉండి శ్రీ చైతన్య పాఠశాల అంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులను మోసం చేసే వారిపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపన పోవడం లేదని మండిపడ్డారు. అంతే కాకుండా వేరే చోట్లో పుస్తకాలు, బుక్కులు తమ ఉపాధ్యాయులచే అమ్మిస్తున్నారని అన్నారు. ఈ తాతంగంపై హుజురాబాద్ ఎంఈఓ నీ ఫోన్ లో వివరణ అడగగా హుజురాబాద్ లో శ్రీ చైతన్య లేదని చెప్పారు. ఇదే విషయాన్ని విద్యాశాఖ అధికారి పత్రికా ముఖంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మండల విద్యా శాఖ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

## కపిల్ విద్యా వారధి స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థిని

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సర%శీ% 10వ తరగతి చదివి మండలంలో మొదటి ర్యాంక్ సాధించిన గిరవేన స్పందన ఇటీవల కపిల్ చిట్ ఫండ్ వారి ఆధ్వర్యంలో జరిగిన టాలెంట్ టెస్ట్ రాసి ఉన్నత మార్కులు పొంది "కపిల్ విద్యా వారధి"కి ఎంపిక అయ్యింది. కపిల్ విద్యా వారధికి ఎన్నిక కావడంతో కపిల్ చిట్ ఫండ్ వారు గిరవేన స్పందన ఎంత వరకు చదివితే అంత వరకు ఏ కోర్సు చదివితే ఆ కోర్సులకు సంబంధించిన ఫీజులను మొత్తం చెల్లిస్తుంది. ఈ సందర్భంగా స్పందనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య, మండల విద్యాధికారి మంతెన హేమలత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ బండారి రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ళపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు గిరవేన శ్రీనివాస్, కల్లెపెల్లి జంపయ్య, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని స్పందనను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల శ్రద్ధ, విద్యార్థుల కృషి వల్ల పదవ తరగతిలో కోరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్పందనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదవాలని అన్నారు. గిరవేన స్పందన మాట్లాడుతూ తన విజయానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన బోధనే కారణమని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్టలో ఉన్న ఆదివాసీ ప్రజలను కేంద్ర ప్రభుత్వం మారణహోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ గిరిజన ప్రజలను చంపుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి ఢిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరించారు. మంగళవారం కేవిల్ మహేంద్ర భవన్ లో జరిగిన సిపిఐ రామగిరి మండల మహాసభలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి వై.వీరావు, సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మార్చి 2026 లోపు దేశంలో మావోయిస్టులను లేకుండా మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ను, ఆదివాసీ గిరిజన ప్రజలను మారణహోమం సృష్టించి చంపుతుందని ఆయన విమర్శించారు. ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్ట లో ఉన్న మావోయిస్టుల తో పాటు ఆదివాసి ప్రజలను అకారణంగా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి చంపుతున్నారని, ఎంతో మంది అమాయక ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టులు ఈ దేశ ప్రజలని, వారు ఎక్కడ నుండో రాలేదని, ఎక్కడైతే అణచివేత ఉంటుందో అక్కడి ప్రజల రక్షణ



కోసం, వారి హక్కుల సాధన కోసం మావోయిస్టులు ఉంటూ ప్రజల అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. అదే విధంగా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, ఆరు నెలల పాటు కాల్పులు విరమణ చేశామని మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాశారని, అదే విధంగా సిపిఐ పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసేది లేదని 2026 మార్చి లోపు మావోయిస్టుల ను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని ఆయన ప్రకటించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీల కు ఖనిజ సంపదను దోచి పెట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రజలను, మావోయిస్టుల ను బూటకపు ఎన్ కౌంటర్ లు చేస్తూ మారణహోమం సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి సిపిఐ పార్టీ లీడు తీసుకొని ఢిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. అదే విధంగా దేశం లో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26 లోపు సిపిఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మహాసభలను జరుపుకోవాలని, నూతన నాయకత్వం తో దేశ వ్యాప్తంగా ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ నెల 28 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా నాలుగో మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి మహాసభ లను ప్రజలు కార్మికులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య, సిపిఐ, ఏఐటియుసి నాయకులు జూపాక రామచందర్, ఎంఆర్ సి రెడ్డి, క్రాంతి, డిటిరావు, ఇప్ప గంగాధర్, సాంబశివ రెడ్డి, రంజిత్, మొండయ్య, రాజేందర్, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

## - ఎస్సై రమేష్

**సూర్య ఓదెల**

డ్రగ్స్ కు నో చెప్పండి సమాజాన్ని కాపాడండి అనే నినాదంతో పోత్కపల్లి పోలీసులు హై స్కూల్ విద్యార్థులతో ఫ్లాష్ మాబ్ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, డ్రగ్స్ కు నో చెప్పడంలో అప్రమత్తంగా , బాధ్యతగా ఉండాలి అని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ అన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగ మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క గొలుసులను విచ్ఛిన్నం చేయండి లేదా ఒక చెడు ఎంపిక జీవితాన్ని ఖైదీగా మార్చగలదు అనే నినాదం తో బుధవారం పొత్కపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పొత్కపల్లి సెంటర్ లొ ఫ్లాష్ మాబ్ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదని, డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్ గా భావిస్తుందని దీనిద్వారా విలువైన జీవితాన్ని నష్టపోతారని ఆయన అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పొత్కపల్లి హైస్కూల్ అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చకుంటే జూలై 9 నుండి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటాం

## - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి

**సూర్య కోరుట్ల రూరల్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విధానాలకు వ్యతిరేకంగా 10 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపులో భాగంగా ప్రాజెక్టులో అంగన్వాడీ ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొంటామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి తెలిపారు. ఐసిడిఎస్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్నందున ఐసిడిఎస్ ను శాశ్వత సంస్థగా అంగీకరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ పట్ల వివక్ష చూపుతున్న ఈ నేపథ్యంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమస్యల పరిష్కారానికి సమ్మెలో పాల్గొంటా మని అన్నారు. అంగన్వాడీ టీచర్ల ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ఐ సి డి ఎస్ ను శాశ్వత సంస్థగా ఏర్పాటు చేయాలి ఐసిడిఎస్ కు పూర్తిస్థాయిలో బడ్జెట్ కేటాయించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇచ్చి పదివేల పెన్షన్ ఇవ్వాలి. గ్రాట్యూటీ పిఎఫ్, ఈఎస్ఐ,అమలు చేయాలి హెల్త్ కార్డులు ఇచ్చి అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి, జగిత్యాల జిల్లా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బోనగిరి నరేష్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు

## - కరీంగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినవారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పిన విధముగానే, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్య తీసుకోవడం జరిగింది అని కరీంగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు.గతంలో అక్రమంగా, దొంగతనముగా వాగు నుండి ఇసుకను తరలిస్తూ పట్టుబడ్డ గాండ్ల సంపత్ కుమార్ కరీంనగర్ రూరల్ మండల్ అనునతడిని తహసీల్దార్ ముందు, మరొకసారి చట్ట వ్యతిరేక చర్య చేపట్టితే ఒక లక్ష రూపాయలు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించేట్లుగా పూచికత్తు పై బైండ్ ఓవర్ చేయగా, మరల నిన్నటి అనగా తేదీ:-24 -06 -2025 రోజున అక్రమంగా, దొంగతనంగా ట్రాక్టర్ నందు ఇసుక తరలిస్తూ అట్టి వ్యక్తి పట్టుబడ్డగ, అతని పై చర్య తీసుకొనుటకు తహసీల్దార్ ముందు అట్టి వ్యక్తిని హాజరు పరచడం జరిగింది. తేదీ 25 -06 -2025 రోజున అక్రమంగా, దొంగతనముగ నగునూర్ గ్రామా శివారులోని వాగు నుండి ట్రాక్టర్ నందు ఇసుకను తరలిస్తున్న బోదాసు అచ్చుత్ నగునూర్ గ్రామం అనునతడిని కూడా తహసీల్దార్ ముందు హాజరు పరిచి ఒక లక్ష రూపాయలు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విదించేట్లుగా స్వంత పూచికత్తుపై బైండ్ ఓవర్ చేయడం జరిగింది.

# బండి సంజయ్ ని విమర్శిస్తే ఖబర్దార్..తాట తీస్తాం

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

**సూర్య- సుల్తానాబాద్**



కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ని విమర్శిస్తూ ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నేతల తాట తీస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి హెచ్చరించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన స్థానిక వైశ్యభవన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిఆర్ఎస్ నేత శ్రవణ్ లు బండి సంజయ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. బండి సంజయ్ ని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డి కి కాదని, కౌశిక్ రెడ్డి ఒక చిటర్ అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో కుటుంబాన్ని ముందు పెట్టి, గెలవకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను బ్లాక్ మేయిల్ చేసి గెలిచిన కౌశిక్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఒకే పార్టీని నమ్ముకుని కేంద్ర మంత్రిగా అంచలంచలుగా ఎదిగిన బండి సంజయ్ విమర్శిస్తే తాట తీస్తామని హెచ్చరించారు. బిజెపి నాయకులను విమర్శిస్తే బిఆర్ఎస్ నాయకుల ఖబర్దార్ అని మండిపడ్డారు. ఈ సమావేశంలో రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్, మహేష్, అమరగాని ప్రదీప్ కుమార్, లంక శంకర్, చాతరాజు రమేష్, కామని రాజేంద్ర ప్రసాద్, ఉషన అన్వేష్, ఎగొలపు సదయ్య గౌడ్, గుడ్ల వెంకటేష్, కందునూరి కుమార్, పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థుల పోస్టర్లు తయారీ

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నినాదాలు, పోస్టర్లు తయారు చేశారు.మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయికల్ ఎస్సై సిహెచ్ సుధీర్ రావు గారు,పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించి,పోస్టర్లు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు తయారుచేసిన పలు రకాలైన నినాదాలు,చిత్రాలను ప్రజలకు అవగాహన, ప్రదర్శన నిమిత్తం పోలీసు అధికారులు తీసుకెళ్లడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# సహృదయతను చాటుకున్న జైపాల్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ ఇటీవల కురుమిళ్ళ నారాయణ మృతి చెందడంతో దిక్కులేని ఆ కుటుంబాన్ని జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి సాయం చేసి తన సహృదయతను చాటుకున్నారు. హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందిన నారాయణ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం దిక్కులేనిది కావడంతో విషయం తెలుసుకున్న జయన్న ఫౌండేషన్ అధినేత జైపాల్ రెడ్డికి విషయం తెలవడంతో వారికి బుధవారం 50 కిలోల బియ్యం, 5 వేల రూపాయల సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు కొల్లూరి బుచ్చయ్య, కానిగంటి శ్రీనివాస్, కురుమిళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు. కాగా దిక్కులేని కుటుంబానికి చేయూతనివ్వడానికి ముందుకు వచ్చిన జైపాల్ రెడ్డిని పలువురు అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**సూర్య,రాయికల్**



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పరిశీలించి,పలు రికార్డులను తనిఖీ చేశారు.గర్భిణీలకు అవగాహన కల్పించి సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సతీష్ ,హెచ్.ఈ.ఓ సాగర్ రావు,సూపర్వైజర్ శ్రీనివాస్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా పలు పోస్టర్లు ఆవిష్కరించిన పోలీస్ కమీషనర్




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని (ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం) పురస్కరించుకుని, కరీంనగర్‌లో వారం రోజుల పాటు (జూన్ 20 నుండి జూన్ 26 వరకు) అవగాహనా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కరీంనగర్ కమీషనరేట్ లోని పోలీసు కమీషనర్ కార్యాలయం నందు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా పలు పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా, హైదరాబాద్‌లోని TGANB డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా పలు సూచనలు చేశారు. ఈ సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, TGANB విద్యా శాఖ, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు & ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం (DEPWD SC & TGP) తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) సహకారంతో "నాషా ముక్త్ భారత్ అభియాన్ (NMBA)కింద రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ముఖ్యంగా యువత, విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, పోరాడటానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు, ప్రజాభాగస్వామ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 20, 2025 నుండి జూన్ 26, 2025 వరకు అవగాహన వారం నిర్వహిస్తున్నందున, కరీంనగర్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ప్రచారం, కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. హైదరాబాద్‌లోని TGANB డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అందించిన పలు పోస్టర్లను బుధవారం పోలీస్ కమీషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ ,డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్ , సీసీఆర్బి ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు పుల్లయ్య రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోల్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి చేస్తా

## - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**సూర్య బీర్పూర్**

రోల్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం బీర్పూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయలను, 50మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 50 లక్షల 5వేల రూపాయల విలువగల చెక్కులను బీర్పూర్ రైతు వేదికలో పంపిణీ చేశారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీ పర్యావరణ అనుమతుల విషయంలో ఆలస్యం కారణం.రాష్ట్ర ,కేంద్ర స్తాయి ఉన్నత స్థాయి అటవీ అధికారులు సువర్ణ,త్రినాథ రావు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది అన్నారు.ఎంపీ అరవింద్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు అని తేలిపారు.కనీస పరిజ్ఞానం లేకుండా కొందరు కావాలని రోల్లవాగు ప్రాజెక్ట్ పై రాజకీయం చేస్తున్నారని, రోల్లవాగు పూర్తి కోసం, రైతులకు న్యాయం కోసం కృషి చేస్తున్నామని ప్రజలు గమనించాలని కోరారు. బీర్పూర్ మండలానికి నాణ్యమైన వైద్యం కోసం 1 కోటి 50 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం, బాలికల కోసం కస్తూర్బా గాంధీ విద్యలయం మంజూరు చేయటం జరిగింది.శాశ్వత భవన నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరు కు కృషి చేస్తానని అన్నారు. బీర్ పూర్ మండలం లో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం. రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాలకు మంజూరుకు కృషి చేస్తాం అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళ సంఘాల ఆధ్వర్యంలో రూపొందు తున్నాయి. మహిళ సంఘాల ఆర్థిక బలోపేతంకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గురుకుల విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం కోసం హాస్టల్ లలో డైట్ ఛార్జీలను పెంచడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో లచ్చాలు, పాక్స్ చైర్మన్ నవీన్ రావు,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఉప సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

## - బిఆర్ఎస్వి నాయకులు జవ్వాజి అనిల్





**సూర్య ఇల్లందకుంట**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని బిఆర్ఎస్వి నాయకులు జవ్వాజి అనిల్ ఆరోపించారు. ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో బిఆర్ఎస్వి నాయకులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న కోమటిపల్లి పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఉపాధ్యాయులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జవ్వాజి అనిల్ మాట్లాడుతూ బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బిఆర్ఎస్వి తలపెట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా సందర్శించడం జరిగిందని పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు విద్యార్థులను అడిగి తెలుసుకున్నామని, ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఈ ప్రభుత్వం పాఠశాలల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఏంటని ప్రశ్నించారు? పాఠశాలలో అనేక ఇబ్బందులు ఉన్నాయని టాయిలెట్స్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్ఫాస్ట్ గా రాగిజావను అందించేవారని కానీ ఈ ప్రభుత్వంలో ఇప్పటికే పాఠశాల ప్రారంభమై 14 రోజులు గడుస్తున్న బ్రేక్ ఫాస్ట్ అందించడంలో విఫలమయ్యారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీలు ఉండేవని ఆ కమిటీల ద్వారా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారమయ్యేవని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళా సంఘాల సీఏలకు బాధ్యతలు అప్ప చెప్పి చేతులు దులుపుకున్నారన్నారు. గత ప్రభుత్వం కల్పించిన వసతులు తప్ప ఈ ప్రభుత్వం ఎలాంటి వసతులు కల్పించలేదని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సమస్యలు ఇలానే ఉంటే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్వి నాయకులు,చింతల కౌశిక్, మహంకాళి రాజు, చతల రంజిత్, శేషు,ప్రశాంత్, వెనిశెట్టి నాగరాజు, మూడేడ్ల సుమన్, పాటు నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే సంప్రదించండి

## - క్లబ్ అధ్యక్షులు మొల్మురి శ్రీనివాస్



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ లు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ ల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని, రేకుర్తి కంటి ఆసుపత్రి–కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 55 మంది పాల్గొనగా అందులో టెక్నీషియన్ ప్రభాకర్ పరీక్షలు నిర్వహించిన అనంతరం 25 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించి వారిని ఉచిత రవాణా సౌకర్యం కల్పించి , అన్ని సౌకర్యాలు కల్పించి రేకుర్తి కంటి హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది. బుధవారం ఆపరేషన్ పూర్తి చేసుకున్న అనంతరం తిరిగి వారి గ్రామానికి చేరుకున్న సందర్భంగా వారిని కలిసి ఆపరేషన్ జరిగిన విధానాన్ని తెలుసుకొని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి వారికి బ్రెడ్ ప్యాకెట్స్ అందచేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రేకుర్తి హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, సభ్యులు ప్రతాప్ రెడ్డి, సత్తి రెడ్డి, శ్రీనివాస చారి, రాకేష్, గుర్రాల చంద్రమౌళి, పాల్గొన్నారు.

# ప్రపంచంలో సేవ భావంతో పనిచేస్తున్న సంస్థ లయన్స్ క్లబ్

## - ప్రతి ఒక్కరు సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## - 320జి డిస్టిక్ గవర్నర్ ఎన్ వి రావు.




**సూర్య,రాయికల్**

ప్రపంచంలోని 210 దేశాలకు పైగా సేవాభావంతో పనిచేస్తున్న సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అని 320జి డిస్టిక్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ 2024– 25 సంవత్సర కాలంలో చేపట్టిన సేవా కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.లయన్స్ క్లబ్ ప్రధానంగా ఆరోగ్యం,విద్య,పర్యావరణం,విపత్తు సహాయం,మానవతా సహాయం వంటి రంగాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.లయన్స్ క్లబ్ అనేది ఒక అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థ అని ఇది వివిధ దేశాలలో అనేక క్లబ్‌లను కలిగి సేవ కార్యక్రమాలను చేపట్టిందన్నారు.లయన్స్ క్లబ్ తమ ప్రాంతంలోని అవసరాలకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేపడుత ందన్నారు .సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి,క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి,వాసం ప్రసాద్, వాసం స్వామి,కొత్తపెల్లి రంజిత్,బొడ్డం అంజిరెడ్డి,కటకం కళ్యాణ్, కొమ్మ కంటి నవీన్,ఏలిగేటి అనిల్,గంట్యాల ప్రవీణ్,కనపర్తి శ్రీనివాస్,బెక్కం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి



**సూర్య పెగడపల్లి**

విద్యార్థులు కరాటేతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని కరాటే డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో రెడ్డి కళ్యాణమండపంలో బుధవారం ఒకి నోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ క్యాస రాజశేఖర్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబరిచిన 34 మంది విద్యార్థులకు బెల్టు ప్రశంసా పత్రాలను వసంత కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ క్యాస రాజశేఖర్, అర్చన వైష్ణవి స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, సాయి శ్రీ విద్యా మందిర్ కరస్పాండెంట్ ఒల్లాల భార్గవి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - నూతన పెన్షన్లు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోతుందని ఎంపీటీసీ ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన కూడా ఇంకా వితంతువులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు నూతన పెన్షన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమని, ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చినాక



ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందన్నారు. భర్త చనిపోయి రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో చాలా కుటుంబాలు ఉన్నాయని, కుటుంబ సభ్యులు పట్టించుకోని వృద్ధులకు పెన్షన్ రాకపోవడం ఇబ్బందిగా మారిందన్నారు. అలాగే కొందరు కుటుంబ సమస్యల వల్ల భర్తను విడిచిపెట్టి ఇంటిపై ఉంటున్న ఒంటరి మహిళకు పెన్షన్ ఇవ్వకపోవడం ఇది కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కావలసిన సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ లు పాల్గొన్నారు.



# పదోన్నతితో బదిలి అవుతున్న అధికారులకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్‌లో పనిచేస్తూ పదోన్నతితో బదిలి అవుతున్న అధికారులు డి.రమేష్, అందే కోటయ్యలను ఘనంగా సన్మానించారు. మూడు నెలల పాటు మేనేజర్ గా పనిచేసి గోదావరిఖని కోల్ మైన్స్ గ్రూప్ ఏజెంట్ గా పదోన్నతి పొందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ డి.రమేష్, రక్షణ అధికారిగా పనిచేస్తున్న అదనపు మేనేజర్ అందే కోటయ్య శ్రీరాంపూర్ ఏరియా ఇందారంఖని 1ఏ ఇంక్లైన్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీ అయిన సందర్భంగా టవాళ్లతో ఘనంగా సన్మానించి వారు గనిలో చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గనిలో సహకరించిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, అదే దిశలో మిగతా అధికారులకు, యాజమాన్యానికి సహకరిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలనీ డి.రమేష్, అందే కోటయ్య లు కోరారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి జంగేటి రాజశేఖర్, అదనపు మేనేజర్ బైరి రమేష్, రక్షణ అధికారి చిప్ప జనార్ధన్, కాలరీ ఇంజనీర్ జిఎస్ నజీర్ అహ్మద్, సూపర్వైజర్లు డిటిరావు, మామిడి సాంబయ్య, మోతుకూరి సాంబయ్య, దేగ వెంకట్రాజం, రాసపల్లి రాజేందర్, ఊదరి ఓదయ్య, కొలిపాక సారయ్య, కాంటేవాడ బుగ్గాజి, శివ గోపాల్, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్లు గా పదోన్నతి ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం.

**సూర్య,రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం గెజిటెడ్ హెడ్మాస్టర్లకు బదిలీలు జరపకుండా,స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్లు గా పదోన్నతి ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం నాయకులు అన్నారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ మాసంలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా మొట్టమొదటిసారి మల్టీ జోన్ లో పదోన్నతి పొంది,జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని వివిధ ఉన్నత పాఠశాలలకు రావడం జరిగినదని,గత రెండు విద్యాసంవత్సరంలు (2023-24,2024-25) ఉపాధ్యాయుల,తల్లిదండ్రుల,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ,గ్రామ పెద్దలు,పాత్రికేయుల సహకారంతో పాఠశాలల విద్యార్థుల నమోదు,నాణ్యమైన విద్య అందించుటలో ఫలితాల సాధనకు తమ వంతు ప్రయత్నం చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ దశలో పత్రికల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గెజిటెడ్ హెడ్మాస్టర్లకు బదిలీలు జరపకుండా స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్లు గా పదోన్నతి ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం అని, మొట్టమొదటిసారిగా మల్టీజోన్ లో స్థానిక జిల్లాల నుండి ప్రమోషన్ తీసుకోని,ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు.స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్లుగా ప్రమోషన్లు మాత్రమే ఇస్తే,తాము ఇక్కడే రిటైర్డ్ కావలసి వస్తుందని,తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం ఆలోచించి గెజిటెడ్ హెడ్మాస్టర్ల బదిలీల తర్వాత స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు జి.నరేందర్, యు. వి.రమణి,బి. వేణుగోపాలరావు,కె.శ్రీనివాస్, యం.మోహన్ రెడ్డి, ఎస్. సదాశివ్,బోగ రమేశ్, యం.ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా బండ మాధురి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కలవచర్ల గ్రామ ఉప సర్పంచ్ గా సేవలు అందించి అనారోగ్యం కారణంతో శివైక్యం అయిన బండ ప్రసాద్ కూతురు తన నాన్న సేవ వారసత్వాన్ని అందిపుచ్చుకొని తాను చదువుకున్న న్యాయవాది వృత్తి ద్వారా న్యాయ సేవ చేయడానికి బండ మాధురి ముందుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆశీస్సులతో టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ చేతుల మీదుగా హైకోర్టు ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్ టి ఐ జాయింట్ కన్వీనర్ గా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి సహాయం చేస్తామని అలాగే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొంటానని తెలుపుతూ ఇట్టి నియమానికి కృషి చేసిన సింగరేణి అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి కి బండ మాధురి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కలవచర్ల గ్రామానికి చెందిన బండ మాధురి నియామకం పట్ల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్నికల కోలాహలం

**సూర్య కరీంనగర్**

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమే కాకుండా ప్రజా సంక్షేమంలో ప్రధాన భూమిక పాత్రపోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ఎన్నికల నిర్వహణ ప్రారంభానికి ముఖ్యఅతిధిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు వారు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఎన్నికలకు సంబందించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల నిర్వాహణ ఒక గొప్ప అధ్యాయమని, ఎన్నికలను సజావుగా నిర్వహించడానికై ఒక ప్రత్యేక కమీషనను ఏర్పాటు చేయడం జరిగినదని ఆ కమీషన్ ద్వారానే వివిధ ప్రాంతాలలో ఎన్నికల నియమావలిని రూపొందించి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజా స్వామ్య విలువలను పరిరక్షించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికల ద్వారానే ప్రజలు వారికి కావల్సిన వసతులను నచ్చిన నాయకుని ఎన్నుకొని సమకూర్చుకుంటారని, అమూల్యమైన ఓటును వేస్తారని గుర్తు చేశారు.ప్రతి సం॥ లాగే ఈ విద్యా సం॥ కూడా పాఠశాలలోని విద్యార్థులను వివిధ విభాగాలుగా విభజించి ఎన్నికలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులను లక్ష్య, తేజస్, ధృవ మరియు సరన్ విభాగాలుగా చేయడం జరిగినదని మరియు ప్రతీ హౌజ్కు బాలికలకు, బాలురకు క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్ ఎన్నికలను వేరువేరుగా నిర్వహించడం జరిగినదని చెప్పారు. విద్యార్థుల్లో ఎన్నికలకు సంబందిచిన విషయాలను తెలియపర్చడానికై, వన్తృత్తంగా అవగాహన కల్పించడానికై ఎన్నికల వాతావర్ణం తలపించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తడి, పొడి చెత్త పట్ల పిల్లలకు అవగాహన సదస్స

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో మంచి వాతావరణం పారిశుధ్యం సక్రమంగా ఉండాలంటే రేపటి పౌరులైన పిల్లలకు తడి, పొడి చెత్త పట్ల అవగాహన ఉండాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కేరళ హైస్కూల్, శస్త్ర స్కూల్ లలో పిల్లలకు తడి, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త వేరు చేయడం వల్ల కలిగే లాభాలు వివరించారు. స్వచ్ఛ హుజురాబాద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఎంఈఓ తో అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జార్జ్ విన్సెంట్, నేరెళ్ళ వేణుమాధవ్, సతీష్, సంగీత, మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, జూనియర్ సహాయకులు రాజయ్య, సానిటరి జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - మండలకాంగ్రెస్ నాయకులు

**సూర్య మల్యాల**



తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు మల్యాల మండలం కేంద్రంలో బుధవారం రైతు భరోసా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 కోట్లు పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత ప్రజాప్రభుత్వానిదేన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ దొంగ ఆనందరెడ్డి వెల్మ లక్ష్మణ్ రెడ్డి దారం ఆదిరెడ్డి ముత్యం శంకర్ గౌడ్ కంచర్ల లక్ష్మణ్ చారి శనిగరపుతిరుపతి దూడం రామాంజనేయులు కోలకాని మారుతి ముప్పారపు సాగర్ ముత్యాల నరసింహారెడ్డి కొండ బత్తిని అనిల్ మరాటి గంగారెడ్డి బివి రమణ తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై-09 వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు ను సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న బుధవారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జిఎం (పర్చేస్)తుమ్మలపల్లి శ్రీనివాసరావు కి, సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందచేశారు. కేంద్ర ప్రభుత్వం 100 సంవత్సరాలుగా కార్మిక వర్గం కొట్లాడి సాధించుకున్న చట్టాలను మార్చడం చేస్తున్న క్రమంలో 29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా తీసుకురావడానికి నిరసిస్తూ 12 గంటల పని విధానాన్ని అమలుకు కుట్రలు చేస్తున్న పద్ధతులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమ్మెకు కాంట్రాక్టు కార్మికులు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం ( ఐఎఫ్టీయూ) , సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి రాశుద్దిన్, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్. సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో మేకలు మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని మూలసాల గ్రామానికి చెందిన దాసరి సదయ్య కు చెందిన మూడు మేకలు బుధవారం కురిసిన వర్షానికి కరెంట్ షాక్ తో మృతి చెందాయి. రోజు వారిలా మేతకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కరెంట్ వైరు తెగిపడి మృతి చెందినట్లు సదయ్య తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ 30న తహసీల్దార్ కార్యాలయ ముట్టడి

## - సీపీఐ నాయకులు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని హన్మాజిపల్లి గ్రామంలో బుధవారం సిపిఐ మండల కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమవేశంలో చోక్కల్ల శ్రీశైలం మాట్లాడుతు గన్నేరువరం మండలంలోని రైతులకు పూర్తి స్థాయిలో రుణా మాఫీ కాలేదని , రుణ మాఫీ కాని వారికి ఇంకా ఏ హామి ఇవ్వలేదు వారికీ మేము భరోసా ఇస్తాము అని కూడా అనడం లేదు వారికీ కచ్చితమైన భరోసా ఇవ్వాలని ఇది లేకుండా ,కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకోవడం సరి కాదని ,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంలో కూడ విఫలం అయింది. అని, మండల కేంద్రానికి సరియైన రోడ్డు కూడ లేదని , మండలం ప్రభుత్వం కార్యాలయాలు నిర్మించాలని, ఆరోగ్యం కేంద్రం పనులు వెంటనే ప్రారంభం చేయాలనీ మండలంలో నిర్మించిన టు వంటి డబుల్ బెడ్ రూములు పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ గన్నేరువరం మండల తహసీల్దార్ అఫీస్ తేది:30/06/2025 సోమవారం నాడు ముట్టడి చేస్తామని పార్టీ కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం పిలుపునిచ్చారు. ఇట్టి ముట్టడి కి జిల్లా కార్యదర్శి హాజరు అవుతారు అని సోమవారం నివ్వహించే తహసీల్దార్ అఫీస్ ముట్టడి కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు ,రైతులు ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శిలు కూన మల్లయ్య ,పిప్పల్ల కనకయ్య ,మండల యువజన నాయకుడు మొలుగూరి అంజనేయులు ,మండల నాయకులు గుండ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి బోయిని తిరుపతి, గన్నేరువారం గ్రామ శాఖ సహాయకార్యదర్శిబొమ్మకంటి ఆంజనేయులు , నయిామ్ తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

## - ట్రాక్టరు కారు ఢీ

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ ఎక్స్ రోడ్డులో ఇసుక ట్రాక్టర్ కార్ ఢీ, అజాగ్రత్తగా వేగముతో ఇసుక ట్రాకర్ నడుపుతున్న డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా వాహనాలు ద్వాసమైనాయి. ఈ ప్రమాదంలో వాహనాలు మాత్రమే ధ్వంసం కాగా ప్రాణ నష్టం కాకపోవడముతో ఊపిరి పీల్చుకున్న జనాలు. ట్రాక్టర్ డ్రైవర్లు కానీ యజమాన్యం చాలా జాగ్రత్తగా వేగంతో కాకుండా వాహనాలు నడిపి ప్రజల ప్రాణాలు కాపాడవలనని ఇసుక ట్రాక్టర్ల వేగంతో ప్రజలు బేబే లెతి పోతున్నారు. ఇసుక ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్స్ చట్టం కి లోబడి ప్రజల ప్రాణాలు కాపాడావలసిందిగా తమ యొక్క వేగంతో మరియు అజాగ్రత్తతో నడిపిన చో ఇలాంటి ప్రమాదాలు జరుగును. అధికారులు వెంటనే స్పందించి ఇసుక ట్రాక్టర్లకు వేగం తగ్గించవలనని ప్రజలు కోరుచున్నాను



# పారమిత ఎక్స్ప్లోరిక పాఠశాల - కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అద్భుత విజయం

**సూర్య కరీంనగర్**

నగరంలోని జ్యోతినగర్ , పారమిత ఎక్స్ ఫ్లోరిక ఇంటర్నేషనల్ స్కూల్కి చెందిన 6వ తరగతి విద్యార్థులు ఇటీవల ప్రకటించిన కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభను కనబరిచారు. “ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అంతర్జాతీయ స్థాయిలో సగటు 33వ స్థానం సాధించారు” విద్యార్థులందరూ ప్రతి సబ్జెక్టుల్లో 95% కంటే ఎక్కువ స్కోర్ సాధించారు పాఠశాల ప్రిన్సిపా ల్ శర్మిష్ఠ తెలిపారు. పాఠశాల చైర్మన్ డా. ఈ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ విజయంతో కరీంనగర్ విద్యార్థుల ప్రతిభ అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. ఇది కేవలం విజయం కాదు చరిత్ర అని విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో విజయోత్సవం నిర్వహించారు. విజేతలందరికీ ప్రశంసా పత్రాలు, మెమెంటోలు పంపిణీ చేయబడ్డాయి. తల్లిదండ్రులు, టీచర్లు, మేనేజ్మెంట్ సభ్యుల సమక్షంలో విద్యార్థుల విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, ప్రాచి, అనూకర్ రావు, వినోద్ రావు, రమణ, వి యు యం.ప్రసాద్, హనుమంతరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ఠ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

# ఆత్మీయులకు కొదవ ఉండదు

## - వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ

## - దుర్గాభవానీ అమ్మవారికి ఫలపంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు

**సూర్య కరీంనగర్**



ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా అమా వాస్యను పురస్కరించుకుని బుధ వారం కరీంనగర్ నగునూర్లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ అమ్మవారికి ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఫలపంచామృతాభిషేకం, విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శాకంబరీ ఉత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు మన మాటతీరు భాగుంటే ఆత్మీయులకు కొదవ ఉండదన్నారు. మృదు సంభాషణ వలన సమస్యలెన్నో సమసిపోతాయన్నారు. మధురమైన సంభాషణ పంచభక్ష్య పరమాన్నాలకన్నా మిన్న అన్నారు. కర్మఫలాపేక్ష లేకుండా త్రికరణశుద్ధిగా కర్మలను ఆచరించాలన్నారు. సకల చరాచర సృష్టిలో దైవాన్ని దర్శిస్తూ అందరి హితాన్ని కోరుతూ జీవించడమే మనం భగవంతుడికి సమర్పించే ఆత్మనివేదన అవుతుందన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.

# అభినందన సభ కరపత్రం ఆవిష్కరణ

## - రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ

## - మండల అధ్యక్షుడు శ్రీ రామోజీ రాజ్ కుమార్,

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో విశ్వకర్మ కుటీర పరిశ్రమలకు విద్యుత్ సబ్సిడీ ఇచ్చినందుకు కరపత్రాన్ని ఆవిష్కరించి అభినందనలు తెలుపుతూ అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జాతీయ నాయకులు శ్రీ ఆచార్య రాచమల్ల పున్నమ్మ చార్యులు ఆదేశాల మేరకు1 - 7- 2025 రోజున వరంగల్ జిల్లాలో అభినందన సభ ఏర్పాటు చేస్తూ అట్టి కార్యక్రమానికి ఉత్తర తెలంగాణలోని విశ్వకర్ములందరూ అధిక సంఖ్యలో పాల్గొని అభినందన సభను విజయవంతం చేసి తెలంగాణలోని విశ్వకర్మ కుటీర పరిశ్రమలకు సబ్సిడీ విద్యుత్ 5 హెచ్పి నుండి 25 హెచ్పి వరకు సబ్సిడీ సాధించిన సందర్భంగా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రివర్గానికి విద్యుత్ అధికారులకు అభినందన సభ నిర్వహిస్తామని కార్యస్థలం వరంగల్ లోని కీర్తి గార్డెన్స్ భద్రకాళి టెంపుల్ ఎదురుగా ఇట్టి సభకు సంబంధించి కరపత్రాన్ని ఈరోజు చిగురుమామిడి మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని విశ్వకర్మలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ, చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమచారి, చిగురుమామిడి గ్రామ అధ్యక్షుడు పోలోజు సదాచారి, కార్యదర్శి జనార్ధన చారి, విశ్వకర్మలు సుధాకర్ ,సదాచారి, వెంకటరమణ, కుమారస్వామి, చిరంజీవి, రాజయ్య, రమేష్, సత్తయ్య, నరేష్, అభిషేక్,చంద్రకళ, రత్నవ్వ, అంజలి తదితరులు పాల్గొనడం జరిగింది

# అతిసార వ్యాధి నిరోధక అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**

వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నివారణ గూర్చి బుధవారం ఎంపిడివో కార్యాలయం వీణవంకలో ఎంపిడివో, ఎంఈవో వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వరుణ, చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుచిత్ర లు అతిసార వ్యాధి నిరోధక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున కలుషిత త్రాగునీరు, అపరి శుభ్రత వాతావరణం వల్ల డయేరియా, ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందు వల్ల 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఆశకార్యకర్తలు, సిస్టర్స్ ఇంటింటి సర్వే చేస్తూ 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తిస్తూ, వారికి ఓఆర్ఎస్ పాకెట్స్, జింకు మాత్రలను ముందస్తు చర్యలో భాగంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో, పల్లె దవాఖాన డాక్టర్లు, ఎం.ఎల్.హెచ్.పి, ఇంపాక్ట్ ఇండియా డిస్ట్రిక్ట్ లీడ్ ప్రభాకర్, టిబి సూపర్ వైజర్ దేవేందర్ రెడ్డి, హెచ్ఈఓ, హెచ్వి, వైద్య ఆరోగ్య సూపర్ వైజర్ లు, అంగన్ వాడి సూపర్ వైజర్, వైద్య ఆరోగ్య క్షేత్ర సిబ్బంది, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.



# రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య, హుజురాబాద్**



రైతుకు అన్ని విధాల సహకారం అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని హుజు రాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతు భరోసా నిధులు ఇవ్వడం, రైతుకు రుణమాఫీ చేయడం, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం లాంటి అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా రైతులకు ఇంత మేలు చేసిన ప్రభుత్వం ఎక్కడా లేదని, కేవలం తెలంగాణలో మాత్రమే జరిగిందని అన్నారు. రైతు భరోసా నిధులను తొమ్మిది రోజుల్లో రైతు ఖాతాల్లో వేసిన ప్రభుత్వం కాంగ్రెస్ దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల ప్రయోజనం కోసం మాత్రమే కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వం అందరికి అండగా ఉంటుందని అన్నారు.

# టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ ను సన్మానించిన గ్రామస్తులు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల ంలోని భోదురు గ్రామంలో గ్రామానికి చెందిన న్యాయ వాది కోటగిరి వెంకటస్వామి టీపీసీసీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ సమాచార హక్కు విభాగం కమిటీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్గా నియమితులైనందున బుధవారం గ్రామంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వెంకటస్వామి మొదటి నుండి అభ్యుదయ భావాలు కలిగి ఎల్లప్పుడూ గ్రామ సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నిస్వార్థ నాయకుడిగా సేవకుడిగా విద్యావేత్తగా గుర్తింపు పొందిన వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచులు మురళి, చంద్రశేఖర్ గౌడ్, సోమ ప్రభాకర్, మాజి ఉప సర్పంచ్ తాటికొండ రవితేజ గ్రామస్తులు పాల్గొన్నారు

# నూతన ఎస్సైని అభినందించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గీతను సారంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోంద్ర రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు భేతి శంకర్రెడ్డి, ఎండి ఇబ్రహీం, కర్ణం నర్సింహారెడ్డి ,బొడ్డుపల్లి రాజన్న, ఆకుల రాజు రెడ్డి, దారు తిరుపతి ,భూక్య శ్రీనివాస్, మల్యాల శ్రీనివాస్, కొక్కు గంగారం దాసరి ప్రేమ, అక్కినేని రామ్ గోపాల్ ,యువజన కాంగ్రెస్ విభాగం మండల అధ్యక్షుడు ఆసాడి హరీష్, మండల ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్, అరికిల్ల ప్రశాంత్ కట్ట రాకేష్, గుమ్మడి మహేష్, బేర మహేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో సిబ్బందిని పెంచండి

## - మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందిని పెంచేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శివరాంను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు. బుధవారం జగిత్యాల మెడికల్ కళాశాలను నేషనల్ మెడికల్ కౌన్సిల్ (NMC)సభ్యులు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శివరాం ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం మెడికల్ కాలేజీ వసతి గృహంలో కలిసి కళాశాల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వార్తలు వస్తున్నాయని బోధన బోధనేతర సిబ్బందిని నియమించాలని గతంలో వైద్యశాఖ



మంత్రి దామోదర రాజనర్సింహకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిబ్బంది నియామకం విషయంలో కోరడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు, ఇటీవల వైద్యశాఖ మంత్రి డా.రాజనర్సింహ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని, ఆ సమయంలో వైద్య కళాశాలకు సంబంధించి సమస్యలను వివరించడం జరిగిందని అన్నారు. మెడికల్ కళాశాలలో వసతులు మెరుగుపరచాలని NMC వారు సూచించారని ఈరోజు మెడికల్ కళాశాల ను సందర్శించి తగు సూచనలు చేశారని, సీనియర్ వైద్యునిగా తన అభిప్రాయాన్ని కూడా తీసుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. అంతకుముందు కలెక్టర్ సత్య ప్రసాద్, సీనియర్ ప్రిన్సిపాల్ సుల్తాన్, సైఫ్,NMC,DME సమీక్ష సమావేశం జరిగింది అని అన్నారు. మెడికల్ కళాశాలకు రికగ్నిజేషన్ విషయంలో తన వంతుగా కృషి చేస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# దొంగతనం కేసులో కొనసాగుతున్న నిందితుల అరెస్టులు

## - 27.5 తులాల బంగారం స్వాధీనం - చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్

**సూర్య గంగాధర**

గంగాధర మండలములోని వెంకటయ్యపల్లి గ్రామంలో ఈనెల 8న జరిగిన దొంగతన కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించిన్నట్లు చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్ అన్నారు. మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మొత్తం 27.5 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకునన్నట్లు తెలిపారు.మొదటి విడతగా ఈనెల 13 న ఎ-1 ఎ-5 నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 20.5 తులాల బంగారంను స్వాధీనం చేసుకున్నట్లు



తెలిపారు. వారిని న్యాయస్థానంలో హాజరుపర్చిన పోలీసులు, జైలుకు తరలించారు.తర్వాతి విడతలో 16న ఎ-2 చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందినపిట్టల అరవింద్ తండ్రి అంజయ్యను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుండి 3 తులాల బంగారం స్వాధీనం చేసినట్లు.తాజాగా ఈనెల 24న ఇదే కేసులో సంబంధమున్న మరో ఇద్దరు నిందితులు ఎ-3 ఎ-4 ను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని కూడా అరెస్ట్ చేసిన జైలుకు తరలించామన్నారు. ఇందుకు సంబంధించిన దర్యాప్తును చొప్పదండి సీఐ. ప్రదీప్ కుమార్ నేతృత్వంలో బలంగా కొనసాగిస్తూ,ఈ ఆపరేషన్‌లో బి. వంశీ కృష్ణ గంగాధర పోలీస్ స్టేషన్, సీసీస్ కన్వర్షయేషన్ శ్రీనివాస్, సీసీసీ ఎస్సై నాగరాజు, ఇతర పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ శివప్రసాద్‌కు సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ శ్రీ విరాట్ విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టు బాలే శివప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఇటీవల పెద్దపల్లి జిల్లాలో జరిగిన టి యు డబ్ల్యూ జే జిల్లా కమిటీ ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్ట్ శివప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా గంగారం గ్రామ విశ్వకర్మ సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా శాలువా కప్పి స్వీట్లు తినిపించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు పనిచేస్తారన్నారు.జర్నలిస్టు వృత్తి సమాజంలో వెలకట్టలేనిదని నిత్యం సమస్యలపై పరితపిస్తూ ప్రజలకు తెలిసే విధంగా కృషి చేస్తారన్నారు. బాలే శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేయడం అభినందనీయమని మరిన్ని పదవులు అధిరోహించి సదా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ధరణి మణికంఠచారి, ఉపాధ్యక్షులు రంగు సదానందం, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సేపూరి కనుకాచారి, కోశాధికారి రావుల సంపత్ చారి, గౌరవ సలహాదారులు బొజ్జ వెంకటేశ్వర్లు, ధరణి బిక్షపతి, సభ్యులు మునిగంటి దేవేంద్ర చారి, కందుకూరి రాజన్న, సేపూరి రవీంద్ర చారి, కందుకూరి రవి కిరణ్, సేపూరి సుమన్, రంగు నారాయణ, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి లారీ ఇటుక వితరణ చేసిన మాజీ జడ్పీటిసి వంగల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పాండవుల గుట్ట సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి తనవంతుగా ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విలువ చేసే ఒక లారీ ఇటుక లోడును అందజేశారు. మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పాండవుల గుట్ట సమీపంలో జరిగే ఆలయ నిర్మాణ పనులను ఆయన సందర్శించారు. ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విలువచేసే ఇటుక లారీ లోడ్‌ను అందజేసిన వంగల తిరుపతిరెడ్డికి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడెపు రాజు, ఓరుగంటి కొమురయ్య, పెద్దిరెడ్డి వీరారెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, ఉప్పుల కుమార్, తాత రవి, స్వామి తదితరులు ఉన్నారు.

# ఎలిగేడు గౌడ సంఘం సొసైటికి చెక్కు అందజేత

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు గౌడ సంఘం సొసైటికి పెద్దపల్లి ఎక్సైజ్ సి ఐ నాగేశ్వర్ రావు రూ. 15069 వేల విలువ గల చెక్కును గౌడ సంఘం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు అడ్డగుంట శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు ఎగోలపు నాగరాజు, బుర్ర రాజు, శ్రీనివాస్, కేక్కిర్ల చంద్రయ్య, అడ్డగుంట రవి, ఉమా శంకర్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొలనూర్‌లో బిజెపి రచ్చ బండ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని కొలనూరు గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బైరగొని సురేష్ గౌడ్, తూడీ దేవేందర్ రావు, ఓరగంటి శంకర్, వీరబోయిన తిరుపతి, తాల్లపెల్లి శేఖర్, లంబ వేణు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి బాధితునికి అందజేసిన గంగాధర ఎస్సై

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మంగపేట గ్రామానికి చెందినా అనిల్ కుమార్ అనే వ్యక్తి మొబైల్ పోగొట్టుకోగా మొబైల్ నంబర్ ను సిఇఐఅర్ పోర్టల్‌లో నమోదు చేసి మొబైల్ ఫోన్‌ను తిరిగి రికవరీ చేసి బాధితునికి అప్పగించిన్నట్లు గంగాధర ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ మొబైల్పో గొట్టుకున్నట్లయితే సిఇఐఆర్ పోర్టల్‌లో మొబైల్ యొక్క పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్‌ను రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని గంగాధర తెలిపారు.

# రైస్ మిల్ యజమానిపై కేసు నమోదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ శివార్లలోని హనుమాన్ సాయి రైస్ మిల్ యజమానిపై 6 ఏ కేసు నమోదు చేసినట్టు జిల్లా పౌర సరఫరా అధికారి జితేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ టీం, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా దాడి చేసి అక్రమంగా నిలువ చేసిన 780 క్వింటాళ్ళ బియ్యాన్ని పట్టుకున్నామన్నారు. పట్టుకున్న బియ్యాన్ని మెట్పల్లి ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదాంకు తరలించి ఆటో సీజ్ చేశామన్నారు.

# ఆర్జీ-3 & ఏపిఏ మినిస్టీరియల్ స్టాఫ్ ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలలో ఉన్న క్లరికల్ ఉద్యోగులు ఐక్యత సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో క్లరికల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించుకున్నారు. భవిష్యత్తులో క్లరికల్ ఉద్యోగుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. క్లరికల్ సిబ్బంది కొరత వల్ల పనిభారం పెరిగిందని, కావున క్లరికల్ పోస్టుల భర్తీ చేయాలని, క్లరికల్ గ్రేడ్‌లో రిక్రూట్మెంట్ అయిన రిటైర్మెంట్ నాటికి కూడా అదే గ్రేడ్‌లో ఉండాల్సిన పరిస్థితి ని మారుస్తూ, ఎగ్జిక్యూటివ్ క్యాడర్లో రిటైర్మెంట్ నాటికి ఉండేలాగా ప్రమోషన్ పాలసీని మెరుగుపరుచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో ఏరియాలో ఉన్న క్లరికల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రాలేఖన పోటీలు

- **మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా**
- **అవగాహన వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు పరీక్ష నిర్వహణలి**
- **విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలి**
- **చందుర్తి పోలీస్ శాఖ**

**సూర్య చందుర్తి**



మాదక ద్రవ్యాలా దుర్వినియోగం అక్రమ రవాణా-అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు చందుర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలయందు విద్యార్థులకు చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖనం పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థి దశ నుండి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగి ఉంటే వాటి జోలికి వెళ్లకుండా వారితో పాటు వారి చుట్టుప్రక్కల వున్నవారికి కూడా అవగాహన కలిపిస్తారు తద్వారా ప్రతీ ఒక్కరికి అవగాహన ఏర్పడుతుందిఅని మాదక దృవ్యాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ 1908 నెంబర్‌కి సమాచారం ఇవ్వచ్చు అనిఅయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల రేషన్ కష్టాలకు చెక్

- మూడు గ్రామాల ప్రజలు నూతన రేషన్ కార్డు లకు దరఖాస్తు చేసుకోవచ్చు
- తాసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్



**సూర్య ఎండపల్లి**


పాలకుర్తి మండలం నుండి ఎండపల్లి మండలంలో కలిపిన ఉండెడ, మారేడుపల్లి ముంజంపల్లి గ్రామాల ప్రజల రేషన్ సమస్యలకు పూర్తిగా పరిష్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నూతన రేషన్ కార్డుల మంజూరు చేస్తుంది. అందులో భాగంగా ఈ మూడు గ్రామాల ప్రజలు రేషన్ కార్డులో పేర్లు మార్పులు, చేర్పుల కోసం ఎండపల్లి తాసిల్దార్ కార్యాలయానికి వస్తే మండల కార్యాలయంలో తమ గ్రామాల సమాచారం లేదని, పాలకుర్తి మండలంలోనే కొనసాగుతుందని తెలుసుకుని, సమస్యను పరిష్కరించాలని మండల తాహసిల్దార్ ను, మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను ఆయా గ్రామాల ప్రజలు మంత్రి దృష్టికి తీసుకు వెల్లగా తక్షణమే జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల అధికారులతో మాట్లాడి హైదరాబాదులోని పౌరసరఫరాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకు వెల్లి సమస్యను పరిష్కరించారు. రేషన్ కార్డులకు సంబంధించి మూడు గ్రామాల సమస్య పరిష్కారమైందని, నూతన రేషన్ కార్డులు దరఖాస్తులు పాత రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపు, చేర్చడం వంటివి ఎండపల్లి కార్యాలయంలో సేవలు అందిస్తున్నామని తాసిల్దార్ తెలిపారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - రెండు లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేయూతనిస్తూ అండగా నిలుస్తుంది. మంథని నియోజకవర్గం, మంథని మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కాశిపేట మదనమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొరకు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయం కోరగా ఆయన సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా రెండు లక్షల రూపాయలు ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. కాశీపేట మధునమ్మ అనారోగ్య వైద్య చికిత్సకి సంబంధించిన నిమ్స్ ఆసుపత్రిలో సహాయం కొరకు మంత్రి శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించి మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రెండు లక్షల రూపాయలు ఎల్ ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులు

### - లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు

**సూర్య,రాయికల్**



ప్రజలకు,ప్రభుత్వానికి,స్వచ్ఛంద సంస్థలకు వారధిగా పనిచేస్తు సమాజ అబివృద్ధికి పాత్రికేయులు పాటుపడుతున్నారని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీని పాత్రికేయులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను గుర్తించి వార్త రూపంలో క్రూడీకరించి అటు ప్రభుత్వానికి,అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకులు అవుతున్నారని పాత్రికేయులను కొనియాడారు.లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను. ప్రతి అంశాన్ని వార్తగా మలిచి ప్రజలకు చేరవేస్తూ, మరింత మంది సేవ చేసేందుకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి,వాసం ప్రసాద్,కొత్తపెల్లి రంజిత్,బొడ్గం అంజిరెడ్డి,నవీన్,ఏలిగేటి అనిల్,గంట్యాల ప్రవీణ్,బెక్కం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగన్,పాత్రికేయులు సింగిడి శంకర్, చింతకుంట సాయికుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగను శాలువాతో సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకుడు

**సూర్య ఎండపల్లి**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగని హైదరాబాదులోని వారి స్వగృహంలో ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అలు పెరగని పోరాటం చేసి, సామాజిక న్యాయానికి కృషి చేసిన బహుజన నాయకుడు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ రావడం హర్షనీయమని అన్నారు.

## కోరుట్ల విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి

### - ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా సమితి డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఇష్టానుసారంగా ఓ ప్రైవేటు పాఠశాలకు అనుమతులు ఇచ్చిన కోరుట్ల ఎంఈవో పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జగిత్యాల విద్యాశాఖ సూపరిండెంట్ అధికారి విజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదవడానికి ఆకర్షించడానికి సెక్షన్ 8 (1) ప్రకారం తోక పేర్లు వాడకూడదు. కరికులం టెక్నో ఐఐటి నీట్ ఫౌండేషన్ ఎక్సలెన్స్ గ్లోబల్ ఒలంపియాడ్ డీజీ ఇంటర్నేషనల్ మొదలగు పేర్లతో పాఠశాలలు నడుస్తున్న పట్టించుకోరా అనుమతులు అదేవిధంగా ఇచ్చారా కోరుట్లలో గ్లోబల్ హైటెక్ పాఠశాల పేరు కళ్ళకు అద్దినట్టు కనిపిస్తున్నది రోడ్డును అనుకొని ట్రాఫిక్ సమస్యను పాఠశాలకు అనుమతి ఎలా ఇచ్చారు? తమరు ఎందుకు పట్టించుకోరు ఫిర్యాదు చేస్తేనే పట్టించుకుంటారా లేకపోతే పట్టించుకోరా శాఖ పరమైన చర్యలు తీసుకోరా అని కోరుట్ల ఎంఈఓపై జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవడంపై గూర్చి ఏఐఎస్ఎఫ్ నాయకులు ధ్వజమెత్తుతూ మండిపడ్డారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. జీవో నెంబర్ 91 92 93 ప్రకారం పాఠశాలలో 2009 విద్యాహక్కు చట్ట ప్రకారం 25% పేద విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇవ్వాలి, తల్లిదండ్రులతో విద్యార్థి సంఘ నాయకులతో కమిటీలు వేయాలి అవి ఎక్కడ కూడా లేవని జిల్లాలో వీటిని అమలు చేయాల్సిన అవసరం ఉందని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామచంద్ర, సంజయ్, విగ్నేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలు వ్యతిరేకంపై విద్యార్థులకు పోలీసుల అవగాహన

**సూర్య, ఇల్లంతకుంట**

ప్రపంచ మత్తు పదార్థల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల అవరణల్లో ఆ విద్యార్థులకు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ అవగాహన కల్పించారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల,కేరళ మోడల్ స్కూల్, వాణి విద్యానికేతన్ స్కూల్ నందు విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు.మత్తు పదార్థాల ద్వారా జరుగు అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన చేశారు.

## గ్రామ సంఘం పదాధికారులకు శిక్షణ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం జాగృతి మండల సమాఖ్య అధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు మరియు కోశాధికారిలకు వారి యొక్క విధులు, భాధ్యతలు మరియు తెలంగాణ ప్రభుత్వం సెర్ప్ (గ్రామీణ అభవృద్ధి సంస్థ) చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి గ్రామ సంఘం పదదికారులకు శిక్షణ ఇచ్చినట్లు పెద్దపల్లి మండలం ఎ. పి. యం కొలుగురి సంపత్ తెలిపారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు అధిక ప్రాముఖ్యతను ఇస్తుందనీ అన్నారు. మహిళ సంఘాల సభ్యులకు లోన్ ఇన్సూరెన్స్, ప్రమాద భీమా అమలుచేస్తున్నదని, ఇందిరా మహిళ శక్తిలో భాగంగా క్యాంటీన్లు, పెట్రోల్ పంప్స్, అర్.టీ.సి బస్సులు మొదలగు అభివృధి కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుందని అన్నారు. సీనియర్ సి. అర్.పిలు ఉపేంద్ర మరియు కృష్ణవేణి గ్రామ సంఘం నాయకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.సి.లు శ్రీనివాస్, రజిత, లక్ష్మీ, సతీష్ రాజ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సి.హెచ్.పి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - జీఎం తిరుమల రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సి.హెచ్.పి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేట్ సి.హెచ్.పి జిఎం తిరుమల రావు అన్నారు. మందమర్రి ఏరియాలో కార్పొరేట్ సి.హెచ్.పి జిఎం తిరుమలరావు పర్యటించి సందర్శించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జిఎం జి.దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కేకే-01 సిహెచ్ పి యొక్క రైల్వే సైడింగ్ పనుల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదే విధంగా పనులు జరుగుతున్న పని స్థలాలను జి.ఎం దేవేందర్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, సివిల్ ఎస్ఈ రాము, సివిల్ డివైఎస్ఈ శ్రీధర్, రామకృష్ణాపూర్ సిహెచ్ పి డిజిఎం బాలాజీ భగవతి, పర్చేస్ అధికారి బాబు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - డిపిఓ వీర బుచ్చయ్య

**సూర్య - పెద్దపల్లి రూరల్**



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిపిఓ వీర బుచ్చయ్య అన్నారు. మండలం లోని రాఘవాపూర్ రైతు వేదికలో ఎంపిడివో కొప్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి వాణిశ్రీ, రాఘవాపూర్, రాఘునేడు వైద్యాధికారులు మమత, శ్రావణ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ డెంగీ, మలేరియా జ్వరాల నియంత్రణపై గ్రామ స్థాయిలో స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. గ్రామాల్లో జ్వర సర్వేలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. జ్వర లక్షణాలున్న వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అనంతరం అవసరమైన వైద్య సేవలందించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని, దీనిపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. డ్రైడే సందర్భంగా గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులఛాయాచిత్రాలను యాప్ లో ఉంచాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలో గృహాల ఎదుట వివిధ పాత్రల్లో నిల్వ ఉన్న నీటి వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు, దోమల వృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు.వ్యాధి నిర్ధారణ కోసం పెద్దపల్లి, రాఘవాపూర్, రఘునేడు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శరత్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమరశీల పోరాటాలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ప్రజల సమస్యల పట్ల సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ పట్టణ కార్యవర్గం నిర్ణయించింది .బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ 11వ మహాసభ సి ప్రభాకర్ భవన్ లో ఘనంగా జరిగింది .ముందుగా సిపిఐ కార్యాలయం ముందు పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. తదుపరి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని కంగారు ఆపరేషన్ పేరుతో



మావోయిస్టులను హతమారుస్తున్నారని ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధంలో అమెరికా పాత్ర పై భారత్ మాట్లాడాలని పేర్కొన్నారు రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి నూతన పింఛన్లు వెంటనే ఇవ్వాలని తీర్మానించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా స్వచ్ఛందంగా సర్పంచ్ ఎంపీటీసీ కౌన్సిలర్ల ఎన్నికలలో పోటీ చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు మహమ్మద్ మౌలానా ఎండి ముక్రం సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చిన్న విశ్వనాథం పట్టణ కార్యదర్శి ఏ రాధ తిప్పర్తి రమేష్ మ్యాదరి గణేష్ మహమ్మద్ అలీ చింతకింది గణేష్ అశోక్ దాసరి మనోహర్ జాగిలం భూమయ్య అంది వంశీకృష్ణ ఎండి సమీర్ సాంబార్ మహేష్ జర్నలిస్ట్ పట్టణంలోని వివిధ అర్బన్ కాలనీ అల్లా మయ్య గుట్ట ఏసుకొని గుట్ట ఏకిన్ పూర్ రవీంద్రా రోడ్ తదితర వార్డుల నుండి పార్టీ కార్యకర్తలు డెలిగేట్స్ పాల్గొన్నారు.

# హోం మంత్రి అమిత్ షా పర్యటనను పసుపు రైతులు విజయవంతం చేయాలి

**సూర్య కోరుట్ల రూరల్**

పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగించారు.ఈ సమావేశం యొక్క ఉద్దేశం ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జాతీయ పసుపు బోర్డు రాష్ట్రానికి తీసుకువచ్చిన సందర్భంగా కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా పర్యటన నిమిత్తం పసుపు రైతులు ఇందూరు పార్లమెంట్ బిజెపి కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, దిశా



నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, ఓ బి సి రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు తిరుమల వాసు, సుధ వేణి మహేష్, కస్తూరి లక్ష్మీనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు ఇందూరి సత్యం, జక్కుల జగదీశ్వర్, రాచమడుగు శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, చిరుమల్ల ధనుంజయ్, గిన్నెల శ్రీకాంత్, ఉరుమళ్ళ చరణ్, శ్రీనివాస్ రావు మరియు పట్టణ ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్, ముల్క ఆంజనేయులు, రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి సాదిగే మహేష్ , కళల సాయిచంద్, చెట్పల్లి ఓం ప్రకాష్, జక్కుల ప్రవీణ్ ,తాహీర్, గుండేటి సాయి, రాగం శెట్టి సాయి, బూత్ అధ్యక్షులు బిజెపి, బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి

## - ఇష్టానుసారంగా అనుమతులు - ఇష్టానుసారంగా బోర్డులు పెట్టిన పట్టించుకోరా

**ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా సమితి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇష్టానుసారంగా ఓ ప్రైవేటు పాఠశాలకు అనుమతులు ఇచ్చిన కోరుట్ల ఎంఈవో పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జగిత్యాల విద్యాశాఖ సూపరిండెంట్ అధికారి విజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదవడానికి ఆకర్షించడానికి సెక్షన్ 8 (1) ప్రకారం తోక పేర్లు వాడకూడదు. కరికులం టెక్నో ఐఐటి నీట్ ఫౌండేషన్ ఎక్సలెన్స్ గ్లోబల్ ఒలంపియాడ్ డీజీ ఇంటర్నేషనల్ మొదలగు పేర్లతో పాఠశాలలు నడుస్తున్న





పట్టించుకోరా అనుమతులు అదేవిధంగా ఇచ్చారా కోరుట్లలో గ్లోబల్ హైటెక్ పాఠశాల పేరు కళ్ళకు అద్దినట్టు కనిపిస్తున్నది రోడ్డును అనుకొని ట్రాఫిక్ సమస్యను పాఠశాలకు అనుమతి ఎలా ఇచ్చారు? తమరు ఎందుకు పట్టించుకోరు ఫిర్యాదు చేస్తేనే పట్టించుకుంటారా లేకపోతే పట్టించుకోరా శాఖ పరమైన చర్యలు తీసుకోరా అని కోరుట్ల ఎంఈఓపై జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవడంపై గూర్చి ఏఐఎస్ఎఫ్ నాయకులు ధ్వజమెత్తుతూ మండిపడ్డారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. జీవో నెంబర్ 91 92 93 ప్రకారం పాఠశాలలో 2009 విద్యాహక్కు చట్ట ప్రకారం 25% పేద విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇవ్వాలి, తల్లిదండ్రులతో విద్యార్థి సంఘ నాయకులతో కమిటీలు వేయాలి అవి ఎక్కడ కూడా లేవని జిల్లాలో వీటిని అమలు చేయాల్సిన అవసరం ఉందని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామచంద్ర సంజయ్ విగ్నేష్ శ్రీకాంత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల యూనిట్ల పరిశీలన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లో ఆయా గ్రామాల్లో సెర్ప్, ఐకేపీ ద్వారా మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న పలు యూనిట్లను అధికారులు బుధవారం పరిశీలించడం జరిగింది. తాటిపల్లి, అంతర్గం, హస్నాబాద్ తదితర గ్రామాలకు చెందిన మహిళసభ్యులు హోటల్లు, టీ పాయింట్, బిర్యానీ పాయింట్ లను పరిశీలించడం జరిగింది. బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి గ్రామ సంఘం, తదితర రుణాలతో ఇట్టి యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్న తీరును పరిశీలించడం జరిగింది .ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇంకా పలు యూనిట్లు పెట్టుకోవాడానికి ఆయా గ్రామాల్లో మహిళలు ముందుకు రావాలని, ఆయా గ్రామాల్లో ఉన్న సెర్ప్ సిబ్బంది, గ్రామ సంఘాల సహకారం అందివ్వడం జరుగుతుంది. అలాగే జగిత్యాల అర్బన్ మండల సమాఖ్య సమావేశం మండల సెర్ప్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. లోకోస్ యాప్, ఉల్లాస్ సర్వే, ఆడిటింగ్, ఇతర సెర్ప్ కార్యక్రమాలను చర్చించడం జరిగింది. ఏపియం



వోడెల. గంగాధర్, సీ. సీ. పి. గంగారాం, పి. రవీందర్, అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు దేశవేనీ. గంగజల,కార్యదర్శి జమున, తాటిపల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు నర్సమ్మ, పలువురు అర్బన్ మండల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, వి. ఓ. ఏ. లు తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రభుత్వ పాఠశాలలో అవగాహన సదస్సు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి జూన్ 25: నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగంపై మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం లో భాగంగా ఈనెల 20 నుండి 26 వరకు యాంటీ డ్రగ్స్ వారోత్సవాలు భీంగల్ ప్రాజెక్టు పరిధిలోని మండల కేంద్రమైన ఎల్లారెడ్డితో పాటు మండలంలోని ఆయా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎల్లారెడ్డి ఏఎస్ఐ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు గురించి చక్కగా వివరించారు అలాగే మీ చుట్టుపక్కల ఎవరైనా అడ్రస్ అలవాటు పడితే పోలీస్ సిబ్బందికి తెలపాలని డ్రగ్స్ కు బానిసలైన వారు వారి జీవితాలు నాశనం చేసుకుంటారని అలా జీవితాలు నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం డి హెచ్ ఎ డబ్ల్యూ సౌమ్య మాట్లాడుతూ డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాల వల్ల విద్యార్థులకు కలిగే నష్టాల గురించి వివరించారు. సరదా కొరకు డ్రగ్స్ వాడొద్దని అది అలవాటుగా మారి వారి జీవితాలు నాశనం అవుతాయని వారికి షార్ట్ ఫిలిం ద్వారా విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మునిరొద్దీన్, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, సుజాత,శోభ, సులోచన,శారద ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటర్ ఫస్టియర్

# 5వేల అడ్మిషన్లు కల్పించడమే లక్ష్యం.

- **ఇప్పటివరకు 2500 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాం.**
- **జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల కొరత తీర్చాం.**
- **జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం.**

**సూర్య ,నాగిరెడ్డిపేట్,**





జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరం ఇంటర్ ఫస్టియర్ లో 5 వేల మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించడమే లక్ష్యమని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు . బుధవారం ఆయన నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాల లెక్చరర్ లకు బోధన పైన తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని, కళాశాలలన్నింటిలో కొత్తగా లెక్చరర్లను నియామకం చేసి జిల్లాలోని కళాశాలలో లెక్చరర్ల కొరత తీర్చామని ఆయన తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో కొత్తగా 5 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, నాగిరెడ్డిపేట, బీబీపేట్, నిజాంసాగర్, బీర్కూర్, బిచ్కుందలో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభించామని తెలిపారు. ప్రస్తుతం కొత్త కళాశాలలో కొత్తగా గెస్టు లెక్చరర్లను ఏర్పాటు చేసి లెక్చరర్ల కొరత లేకుండా చేశామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఇప్పటి వరకు 2,500 మంది విద్యార్థులను ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పించినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమమైన విద్య బోధన కోసం, ఉత్తమ ఫలితాల కోసం పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ లో అడ్మిషన్లు తీసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరేందర్, రాజశేఖర్ రెడ్డి, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

**:జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్.**

**సూర్య ,రాయికల్**



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.రాయికల్ మండలం అయోధ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు మత్తు పదార్థాలతో అనారోగ్య సమస్యలతో పాటు నేరాలకు పాల్పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.గ్రామంలో వైద్య సిబ్బంది మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్,ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ సుప్రియ, రాహుల్,ఖూస్నీ,ఏఎన్ఎం లత,సంగీత,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.